


# ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

డిసెంబర్ 2017

సంపుటి : 23 **275** సంచిక : 12




# మానస వీణ మూగవోతూంది! మహిని అధర్మం ప్రబలుతూంది!

## ధర్మాన్ని నాలుగు పాదాలా నడిపే భారత దేశం గురుస్థానంలో ఉంటేనే ప్రపంచ దేశాల్లో శాంతి విస్తరిల్లుతుంది!

## శాంతి విస్తరిస్తేనే ధర్మం విస్తృతమవ్వుతుంది!

**శాం**తమూ లేకా సౌఖ్యమూ లేదు! యని త్యాగరాజస్వామి ఏనాడో అన్నారు. ఆయన ఏనాడో యనిన మాట యీనాటికినీ సత్యంగానే గోచరిస్తూంది!

అయితే శాంతము లేక సౌఖ్యం లేదనప్పుడు– దేని యొక్క శాంతి యనే ప్రశ్న పుట్టక మానదు! దేశము యొక్క శాంతా? దేహము యొక్క శాంతా?

దేశం యొక్క శాంతే ప్రథమం అనుకుందాం! దేశంలో శాంతి పొసగకుండినప్పుడు దేహశాంతి యెవ్విధంగా మనసు నుపశమింప చేస్తుంది!– అనే ప్రశ్న ఉదయించవచ్చు.

దేహేంద్రియముల్లో ఉన్న మనస్సు అనే సమాధానం వస్తుంది! అదెలా సాధ్యం? దేహేంద్రియములందు ఉన్న మనస్సు విడివడి యున్నప్పుడే అది సాధ్యమవుతుంది.

అవి కర్మలను కొనసాగిస్తూ కర్మతో మనస్సు వాటికి సంబంధం లేకుండా ఉంటేనే సాధ్యమన్నది త్యాగరాజులవారి భావమై ఉండవచ్చు!

తాను ఆత్మశుద్ధికై కర్మలను చేస్తున్నానని భావన కలిగి నపుడు ఇంద్రియాల కర్మలు మనిషిని బాధించవు.

ఇంద్రియముల కర్మలన్నిటికీ దేహమే ప్రభువు!

**నకర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః**
**నకర్మ ఫల సంయోగం స్వభావస్తు ప్రవర్తితే**

ఇంద్రియములకు ప్రభువు దేహియే! కాని అవి తన వశమందుంటేనే ప్రభువు. తన వశం కానప్పుడు ప్రభువెలా అవుతాడు? కర్మయోగి మాత్రమే అవుతాడు.

ఇంద్రియములను వశం చేసుకున్నవాడు కర్మయోగి అవుతాడేగాని కర్మ ప్రభువు కానేరడు! అందుచేత వాడు శాన్తమూ పొందలేకున్నాడు; సౌఖ్యమూ నందలేకున్నాడు – ఇది త్యాగరాజులవారి మాటల్లోని అంతరార్థం ఇదే. తత్కారణంగానే మానస వీణ మూగవోతున్నది! మహిని అధర్మం ప్రబలుతున్నది. ధర్మాన్ని నాలుగు పాదాల నడిపించే భారతదేశం గురుస్థానంలో నిలుపుకోవడానికి మానసవీణ స్మరణాత్మకమూ, శ్రవణాత్మకమైన సంగీతంతో మూగవోనీయదు. అధర్మం ప్రబలనీయదు. శాంతమొసగేదీ సంగీతమే! సౌఖ్యమొసగేదీ సంగీతమే. మానసవీణ మూగవోయినపుడు, మహిని అధర్మం ప్రబలుతుంది! తస్మాత్ జాగ్రత్త!



బుధజన విధేయుడు

– గోటేటి శ్రీరామారావు


Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**



# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గుండెలు చీల్చుకుని ప్రకటితమైన ఫిలిమ్ అవార్డులు!




## మూడు సంవత్సరాలకూ కలిపి ఒకేసారి ప్రకటితమయ్యాయ్!!

- ▲ ఉత్తమ నటీమణులు ఎక్కువగా అన్యభాషీమణులే.
- ▲ సహజనటుడు ఆర్. నారాయణమూర్తికి 2014 సంవత్సరపు నాగిరెడ్డి చక్రపాణి అవార్డు నివ్వడం హర్షదాయకం!
- ▲ రఘుపతి వెంకయ్య 2015 సంవత్సరపు అవార్డులో ఈశ్వర్‌ను ఎన్నుకోవడం పబ్లిసిటీ డిజైనర్‌కు యిచ్చిన గుర్తింపుగా ఉన్నది. ఎన్టీయార్ జాతీయ అవార్డులను నెలకొల్పి కమల హాసన్, రజనీకాంత్‌లను, దర్శకుడు రాఘవేంద్రరావులను గౌరవించడం ఓ విశిష్టత గానే భావించాలి.

## 2014 నంది అవార్డులు

| | | |
|---|---|---|
| ఉత్తమ చిత్రం | : | లెజెండ్ |
| ద్వితీయ ఉత్తమ చిత్రం | : | మనం |
| తృతీయ ఉత్తమ చిత్రం | : | హితుడు |
| ఉత్తమ దర్శకుడు | : | బోయపాటి శ్రీను (లెజెండ్) |
| ఉత్తమ నటుడు | : | నందమూరి బాలకృష్ణ (లెజెండ్) |
| ఉత్తమనటి | : | అంజలి (గీతాంజలి) |
| ఉత్తమ విలన్ | : | జగపతిబాబు (లెజెండ్) |
| ఉత్తమ సహాయనటుడు | : | అక్కినేని నాగచైతన్య (మనం) |
| ఉత్తమ సహాయనటి | : | లక్ష్మీ మంచు (చందమామ కథలు) |
| ఉత్తమ హాస్యనటుడు | : | బ్రహ్మానందం (రేసుగుర్రం) |
| ఉత్తమ బాలనటుడు | : | గౌతమ్ కృష్ణ (నేనొక్కడినే) |
| ఉత్తమ బాలనటి | : | అనూహ్య (ఆత్రేయ) |
| ఉత్తమ తొలి చిత్ర దర్శకుడు | : | చందు మొండేటి (కార్తికేయ) |
| ఉత్తమ స్క్రీన్‌ప్లే రైటర్ | : | ఏయస్ రవికుమార్ చౌదరి (పిల్లా నువ్వులేని జీవితం) |
| ఉత్తమ కథా రచయిత | : | కృష్ణవంశీ (గోవిందుడు అందరివాడేలే) |
| ఉత్తమ సినిమాటోగ్రాఫర్ | : | సాయి శ్రీరామ్ (అలా ఎలా) |
| ఉత్తమ గాయకుడు | : | విజయ్ ఏసుదాసు (లెజెండ్) |
| ఉత్తమ గాయని | : | కేయస్ చిత్ర (ముకుంద) |
| ఉత్తమ కళాదర్శకుడు | : | విజయకృష్ణ |
| ఉత్తమ కొరియోగ్రాఫర్ | : | ప్రేమ్‌రక్షిత్ (ఆగడు) |
| ఉత్తయ ఆడియోగ్రాఫర్ | : | ఇ. రాధాకృష్ణ (కేరింత) |
| ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ | : | ఉద్దండు (ఓరి దేవుడోయ్) |
| ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ | : | కృష్ణ (శనిదేవుడు) |
| ఉత్తమ మాటల రచయిత | : | ఎమ్. రత్నం (లెజెండ్) |
| ఉత్తమ గేయ రచయిత | : | చైతన్య ప్రసాద్ (బ్రోకర్-2) |
| ఉత్తమ సంగీత దర్శకుడు | : | అనూప్ రూబెన్స్ (మనం) |
| ఉత్తమ ఎడిటర్ | : | కోటగిరి వెంకటేశ్వరరావు (లెజెండ్) |
| ఉత్తమ ఫైట్స్ | : | రామ్‌లక్ష్మణ్ (లెజెండ్) |
| ఉత్తమ డబ్బింగ్ ఆర్టిస్ట్ మేల్ | : | రవిశంకర్ పి. (రేసుగుర్రం) |
| ఉత్తమ డబ్బింగ్ ఆర్టిస్ట్ ఫీమేల్ | : | చిన్మయి (మనం) |
| ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ | : | రఘునాథ్ (లెజెండ్) |
| ఉత్తమ సినీ విమర్శకుడు | : | పులగం చిన్నారాయణ |
| స్పెషల్ జ్యూరీ అవార్డు | : | సుద్దాల అశోక్‌తేజ |

ఉత్తమ నటులు



ఉత్తమ నటీమణులు



ఉత్తమ దర్శకులు



ఉత్తమ చిత్రాలు



# 2015 నంది అవార్డులు

| | |
|---|---|
| ఉత్తమ చిత్రం | : బాహుబలి |
| ద్వితీయ ఉత్తమ చిత్రం | : ఎవడే సుబ్రమణ్యం |
| తృతీయ ఉత్తమ చిత్రం | : నేను శైలజ |
| ఉత్తమ దర్శకుడు | : రాజమౌళి (బాహుబలి) |
| ఉత్తమ నటుడు | : మహేశ్‌బాబు (శ్రీమంతుడు) |
| ఉత్తమనటి | : అనుష్క (సైజ్ జీరో) |
| ఉత్తమ విలన్ | : రానా (బాహుబలి) |
| ఉత్తమ సహాయనటుడు | : పోసాని కృష్ణమురళి (టెంపర్) |
| ఉత్తమ సహాయనటి | : రమ్యకృష్ణ (బాహుబలి) |
| ఉత్తమ హాస్యనటుడు | : వెన్నెల కిషోర్ (భలే భలే మొగాడివోయ్) |
| ఉత్తమ బాలనటుడు | : మాస్టర్ ఎన్టీఆర్ (దానవీర శూరకర్ణ) |
| ఉత్తమ బాలనటి | : బేబీ కారుణ్య (దానవీరశూర కర్ణ) |
| ఉత్తమ తొలి చిత్ర దర్శకుడు | : నాగ అశ్విన్ (ఎవడే సుబ్రమణ్యం) |
| ఉత్తమ స్క్రీన్‌ప్లే రైటర్ | : కిశోర్ తిరుమల (నేను శైలజ) |
| ఉత్తమ కథా రచయిత | : క్రిష్ జాగర్లమూడి (కంచె) |
| ఉత్తమ సినిమాటోగ్రాఫర్ | : జ్ఞానశేఖర్ (కంచె. మళ్లీ మళ్లీ అది) |
| ఉత్తమ గాయకుడు | : కీరవాణి (జటా...జటా –బాహుబలి) |
| ఉత్తమ గాయని | : చిన్మయి (గతమా గతమా) |
| ఉత్తమ కళాదర్శకుడు | : సాబుశిరిల్ (బాహుబలి) |
| ఉత్తమ కొరియోగ్రాఫర్ | : ప్రేమ్‌రక్షిత్ (బాహుబలి) |
| ఉత్తయ ఆడియోగ్రాఫర్ | : పి.ఎం. సతీష్ (బాహుబలి) |
| ఉత్తమ కాస్ట్యూమ్స్ | : రమా రాజమౌళి, ప్రశాంతి (బాహుబలి) |
| ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ | : ఆర్ మాధవరావు (దానవీరశూర కర్ణ) |
| ఉత్తమ మాటల రచయిత | : బుర్రా సాయి మాధవ్ (మళ్ళీ మళ్ళీ అది రానిరోజు) |
| ఉత్తమ గేయ రచయిత | : రామజోగయ్య శాస్త్రి (పోరా శ్రీమంతుడా) |
| ఉత్తమ సంగీత దర్శకుడు | : ఎమ్.ఎమ్. కీరవాణి (బాహుబలి) |
| ఉత్తమ ఎడిటర్ | : ఎన్. నవీన్ (లేడీస్ అండ్ జెంటిల్‌మెన్) |
| ఉత్తమ ఫైట్స్ | : పీటర్ హెయిన్స్ (బాహుబలి) |
| ఉత్తమ డబ్బింగ్ ఆర్టిస్ట్ మేల్ | : రవిశంకర్ పి. (కట్టప్ప – సత్యరాజ్ – బాహుబలి) |
| ఉత్తమ డబ్బింగ్ ఆర్టిస్ట్ ఫీమేల్ | : సౌమ్య (రుద్రమదేవి) |
| ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ | : ఎస్. శ్రీనివాస్ మోహన్ (బాహుబలి) |
| ఎస్వీరంగారావు పురస్కారం | : అల్లుఅర్జున్ (రుద్రమదేవి) |
| ఉత్తమ సినీ విమర్శకుడు | : డాక్టర్ కంపెల్ల రవిచంద్రన్ |
| స్పెషల్ జ్యూరీ అవార్డు | : పీసీ రెడ్డి |

ఎస్వీ రంగారావు అవార్డు (బెస్ట్ క్యారెక్టర్ ఆర్టిస్ట్)




నాగిరెడ్డి-చక్రపాణి అవార్డు



రఘుపతి వెంకయ్య అవార్డు



ఎన్.టి.ఆర్. జాతీయ అవార్డులు



ఎన్.టి.ఆర్. జాతీయ అవార్డు



# 2016 నంది అవార్డులు

| | |
|---|---|
| ఉత్తమ చిత్రం | : పెళ్ళిచూపులు |
| ద్వితీయ ఉత్తమ చిత్రం | : అర్ధనారి |
| తృతీయ ఉత్తమ చిత్రం | : మనలో ఒకడు |
| ఉత్తమ దర్శకుడు | : సతీశ్ వేగేశ్న (శతమానం భవతి) |
| ఉత్తమ నటుడు | : జూనియర్ ఎన్టీఆర్ (నాన్నకు ప్రేమతో) |
| ఉత్తమనటి | : రీతూవర్మ (పెళ్ళిచూపులు) |
| ఉత్తమ విలన్ | : ఆది పినిశెట్టి (సరైనోడు) |
| ఉత్తమ సహాయనటుడు | : మోహన్‌లాల్ (జనతా గ్యారేజ్) |
| ఉత్తమ సహాయనటి | : జయసుధ (శతమానం భవతి) |
| ఉత్తమ హాస్యనటుడు | : సప్తగిరి (ఎక్స్‌ప్రెస్‌రాజా) |
| ఉత్తమ హాస్యనటి | : ప్రగతి (కళ్యాణ వైభోగమే) |
| ఉత్తమ బాలనటుడు | : మైఖేల్ గాంధి (సుప్రీం) |
| ఉత్తమ బాలనటి | : రైనావార్ (మనమంతా) |
| ఉత్తమ తొలి చిత్ర దర్శకుడు | : కళ్యాణ్‌కృష్ణ కురసాల (సోగ్గాడే చిన్నినాయనా) |
| ఉత్తమ స్క్రీన్‌ప్లే రైటర్ | : రవికాంత్ పేరెపు, అడివి శేష్ (క్షణం) |
| ఉత్తమ కథా రచయిత | : కొరటాల శివ (జనతా గ్యారేజ్) |
| ఉత్తమ సినిమాటోగ్రాఫర్ | : సమీర్‌రెడ్డి (శతమానం భవతి) |
| ఉత్తమ గాయకుడు | : వందేమాతరం శ్రీనివాస్ (దండకారణ్యం) |
| ఉత్తమ గాయని | : చిన్మయి (కళ్యాణ వైభోగమే) |
| ఉత్తమ కళాదర్శకుడు | : ఎ.ఎస్. ప్రకాశ్ (జనతా గ్యారేజ్) |
| ఉత్తమ కొరియోగ్రాఫర్ | : ప్రేమ్‌రక్షిత్ (బాహుబలి) |
| ఉత్తయ ఆడియోగ్రాఫర్ | : రాజ సుందరం (జనతా గ్యారేజ్) |
| ఉత్తమ కాస్ట్యూమ్స్ | : వి. తిరుమలేశ్వరరావ్ (శ్రీచిలుకూరి బాలాజి) |
| ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ | : రంజిత్ (అర్ధనారి) |
| ఉత్తమ మాటల రచయిత | : అవసరాల శ్రీనివాస్ (జ్యో అచ్యుతానంద) |
| ఉత్తమ గేయ రచయిత | : రామజోగయ్య శాస్త్రి (ప్రణామం ప్రణామం) |
| ఉత్తమ సంగీత దర్శకుడు | : మిక్కీ జే మేయర్ (అ ఆ) |
| ఉత్తమ ఎడిటర్ | : ఎన్. నవీన్ (నాన్నకు ప్రేమతో) |
| ఉత్తమ ఫైట్స్ | : వెంకట్ (సుప్రీం) |
| ఉత్తమ డబ్బింగ్ ఆర్టిస్ట్ మేల్ | : వాసు (అర్ధనారి) |
| ఉత్తమ డబ్బింగ్ ఆర్టిస్ట్ ఫీమేల్ | : లిప్సికా (ఎక్కడికి పోతావు చిన్నవాడా) |
| ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ | : ఫైర్‌ప్లైయ్ (సోగ్గాడే చిన్నినాయనా) |
| తెలుగు సినిమాపై ఉత్తమ పుస్తకం | : పసిడి తెర (పులగం చిన్నారాయణ) |
| స్పెషల్ జ్యూరీ అవార్డు | : నాని (జెంటిల్‌మన్) |
| కాంస్యనంది | : చంద్రశేఖర్ (ఏలేటి) |
| కాంస్యనంది | : సాగర్ కె. చంద్ర (అప్పట్లో ఒకడుండేవాడు) |
| స్పెషల్ జ్యూరీ అవార్డు | : పరచూరి బ్రదర్స్ |




## తెలంగాణా రాష్ట్రప్రభుత్వం నిర్వహించనున్న

# ప్రపంచ తెలుగు మహా సభలు

### - రాష్ట్రప్రభుత్వం 50 కోట్ల రూపాయల నిధులను సమకూర్చింది -

### జీతేరహో చంద్రశేఖరా! జితేరహో చంద్రశేఖరా! ఆ చంద్రతారార్క ఆయుష్మాన్ భవ!

రాష్ట్ర (తెలంగాణా) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అయిదు రోజులపాటు తెలుగుమహాసభలు నిర్వహించే సన్నాహాలను తెలంగాణా సాహిత్య అకాడమీ, సాంస్కృతిక శాఖలకు బాధ్యతలను అప్పగించింది.

డిసెంబర్ 15 నుంచీ 19వ తేదీ వరకూ మహాసభలను నిర్వహించాలనీ, మొదటి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమాలనూ, ముగింపు రోజున ముగింపు వేడుక లను ఘనంగా నిర్వహించాలని ఆదేశాలను జారీ చేసింది.

మధ్య మూడు రోజుల్లోనూ, సభలూ, సమావేశాలూ, సమ్మేళనాలూ, చర్చా గోష్ఠులూ ఉంటాయి. ప్రారంభ, ముగింపు వేడుకలకు రాష్ట్రపతినీ, ఉపరాష్ట్రపతినీ, ప్రధానిని ఆహ్వానిస్తున్నారు.

6 వేలమంది ప్రతినిధులకు ఆహ్వానాలు పంపిస్తూ, 6 వేలమందీ వచ్చేట్లు చూడాలనీ ప్రణాళికను తయారు చేసారు. వీరిలో తెలంగాణా నుంచీ 3500 మందీ, ఇతర రాష్ట్రాల నుంచీ 15 వేలమందీ, విదేశాల నుంచి 1000 మంది వస్తారని అంచనా వేస్తున్నారు.

భాషా పండితులు, కవులు, అవధానులు, కళాకారులు, రచయితలకూ నిర్వాహకులు ఆహ్వానాలు పంపిస్తున్నారు.

అమెరికా, ఐరోపా, ఆఫ్రికా, మారిషస్, సింగపూర్, మలేషియాలోని ఆంధ్ర ప్రముఖులను ఆహ్వానించడానికి ప్రత్యేక బృందాలు వెళ్ళి ఆహ్వాన పత్రికలు అందజేస్తాయి.

ప్రధాన వేదికగా ఎల్బీ స్టేడియం ఉంటుంది. రవీంద్ర భారతి, ఇందిరా ప్రియదర్శిని, నిజాం కళాశాల మైదానం, భారతీయ విద్యాభవన్, పింగళి వెంకట్రామారెడ్డి హాలు, శిల్పకళా వేదికల్లో కార్యక్రమాలు జరుపనున్నారు.

ముఖ్యంగా తెలంగాణాలో తెలుగు భాషాభివృద్ధికీ, భాషా వైభవానికి జరిగిన కృషిపై చర్చా సమావేశాలు ఉంటాయ్. ఉదయం సాహిత్యగోష్టులూ, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయ్. తెలంగాణాకు చెందిన 50 మంది ప్రముఖుల జీవిత చరిత్రల ప్రత్యేక సంచికను వెలువరిస్తున్నారు. నారాయణభట్టు మల్లినాధసూరి, పంపన, ప్రసిద్ధ హిందీ సినిమా నటుడు పైడి జయరాజ్, ప్రభాకర్‌రెడ్డి, కాంతారావు వంటి సినిమా ప్రముఖుల చరిత్రలను కూడా చొప్పించనున్నారు. తెలుగు విశ్వవిద్యాలయం, తెలుగు అకాడమీ, ఈ విషయంలో బహుళ శ్రద్ధగా పని చేస్తున్నాయి.

తెలుగు భాష, సాహిత్య వికాశాల్లో తెలంగాణా పండితులు, కవులు, భాషా శాస్త్రవేత్తల చరిత్రలకు పెద్దపీట వేసేలా సంచికను రూపొందిస్తున్నారు. అప్పట్లో కృషి చేసిన వారి చరిత్రలను కూలంకషంగా పరిశీలించి, ప్రత్యేక సంచికలో ప్రచురిస్తారు. అప్పటివారిని తెలియచేయడంలో ఈ ప్రత్యేక సంచిక ప్రత్యేక శ్రద్ధను వహిస్తూంది.

తానా, ఆటా, నాటా తదితర సంఘాల వారిని సౌహార్ద్ర ప్రతినిధులుగా ఆహ్వానించేందుకు ప్రత్యేక బృందాన్ని పంపిస్తుంది. మొత్తానికి తెలుగు మహాసభలను బృహద్యుమాసభలుగా తీర్చిదిద్దేందుకు బృహత్తరమైన ఏర్పాట్లు చేసినట్టు తెలుస్తూన్నది. ఆహా! తెలుగు మాతా! అనంత చరితా! జయహో!

ఏమనీభవింతునూ! తెలంగాణా భాషా చరితను, వేద్కమీర చెప్పగా, వేయి నోళ్ళు చాలవూ!

కాళోజీ, దాశరథీ, సినారే, రంగాచార్య, సురవరం ప్రతాపరెడ్డి, పి.వి. నరసింహారావు ప్రభృతులెందరో పుట్టిన పవిత్రగడ్డ! దేశానికి తెలుగు ప్రధానినిచ్చిన పునీతగడ్డ! భరతమాత తెలుగు బిడ్డలెందోరో పుట్టిన పురిటి గడ్డ!

భళీర చంద్రశేఖరరావా! భళీర! భవిష్యత్చరిత్రకారులు, నీ చరితను సువర్ణాక్షరములతో లిఖించుగాక! సూర్యచంద్రులున్నంత వరకూ నీ ఖ్యాతి వెలుగు గాక! జీతేరహో బేటా! జీతేరహో తెలంగాణా బేటా! జీతేరహో! ●

We Provide your comfortable Stay and Tasty Food Hospitality

bd

Bhimas Deluxe Hotel

(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)

34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com







## నవభారతం దిశగా పయనిద్దాం

### ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చెన్నైలో తొలి పర్యటన

### గవర్నర్, డిప్యూటీ సీఎం ఘనస్వాగతం

## వెంకయ్యనాయుడు మొదట్నుంచీ భా.జా.పా (భారతీయ జనతాపార్టీ)నే విశ్వసించాడు!

### పార్టీ పురోగమనంలో ప్రధాన భాగస్వామి అయ్యాడు

దేశ ప్రజలంతా సమైక్యంగా నవభారత నిర్మాణానికి పాటుపడాలని ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా ఆయన చెన్నై పర్యటనకు వచ్చారు. అన్నావిశ్వవిద్యాలయంలో క్విట్ ఇండియా వజ్రోత్సవాల సభలో పాల్గొన్నారు.

పదవుల కోసం పార్టీలు మార్చే నాయకులున్న కాలంలో – తన్ను తాను ఒకే భా.జా.పాకు దత్తం కావడం అనేది రాజకీయ విశేషం. నా ఊహ యెరిగినప్పటి నుంచీ ఆయన భారతీయ జనతా పార్టీలోనే ఉన్నాడు! ఆ పార్టీకే సేవలందిస్తున్నారు. ఆ పార్టీ ఎదుగుదలకు కారకుడయ్యారు.

ఆయన ఉపరాష్ట్రపతి కావాలని అనుకోలేదు. భా.జా.పా అధిష్టాన వర్గం కోరికను తిరస్కరించలేక, ఆ పదవిని అంగీకరించారు.

రాజ్యసభను నిర్వహించదగ్గ సమర్థుడు వెంకయ్యనాయుడే యని బి.జె.పి. అధిష్టానం భావించింది. ప్రధాని నరేంద్రమోడికి వెంకయ్యనాయుడే తగినవాడని తోచింది. మోడీ మాటను తిరస్కరించలేక, భాజాపాను విడవనాడ లేక, విడనాడలేక– ఉపరాష్ట్రపతి పదవిని వెంకయ్య అంగీకరించాడు.

అస్మదీయులకు ముప్పవరపు వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతి పదవి నధిష్టించడం సంతోషం కలిగించింది. ఆ తరువాత ఆయన రాష్ట్రపతి కాగలడని మా మనసు చెబుతూంది. భవిష్యత్తులో మరో తెలుగు ప్రముఖుడు రాష్ట్రపతి కాగలడనే విశ్వాసం విశేష సంతోషం కల్గిస్తూంది.

వెంకయ్యనాయుడు గారూ! మీరు ఏ పదవిలో నున్ననూ తెలుగు కట్టుబొట్టులను విడయాడనివారు కావడం మాకెంతో సంతోషంగా ఉంది! ఎన్నడు రాష్ట్రపతిగా చూస్తామానని కనులు ఎదురుచూస్తున్నాయ్! మీరు నిండు నూరేండ్లు జీవించాలి. మా కలలను నిజం చేయాలి. విజయోస్తు! దీర్ఘాయురస్తు! ●


*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)
(Opposite Bus Station)
Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911
e-mail : mayurahotels@yahoo.co.in, Grams :

*Compliments from*
**Sri Krishna Bhat**
*When you come to*
*Holy Pilgrimage Centre Tirupati & Tirumala*
**WOOD SIDE ANNEXE**
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.
**WOODSIDE**
**HOTEL WOODSIDE**
E.Car Street, Tirupathi. Ph : 2284464

## శ్రీ జగద్గురు భారతీతీర్థ మహాస్వామి చరణుల ఉపదేశము



# పరోపకారము

**లక్ష్మీప్రదాన సమయే నవవిద్రుమాభాం**
**విద్యా ప్రదాన సమయే శరదిందు శుభ్రామ్।**
**విద్వేషివర్గ విజయే చ తమాలనీలాం**
**దేవీం త్రిలోకజననీం శరణం భజామః ॥**

ఈ సృష్టిలో విభిన్నమైన అనేక వస్తువులను మనం చూస్తున్నాం. ఒకదాని కంటె మరొకటి విభిన్నమైనదీ, ఉత్తమమైనదీ!. ఈ సందర్భంలో 'ఈ వస్తువులలో శ్రేష్ఠమైనదేమిటి' అనే ప్రశ్న తలెత్తుతుంది. అయితే ప్రజలందరూ ఈ ప్రశ్నకు ఒకే సమాధానం చెప్పరు. ప్రతియొక్కరు తలో వస్తువును శ్రేష్ఠమైనదిగా పేర్కొనవచ్చును. 80 శాతం నుండి 90 శాతం వరకు ప్రజలు సంపద శ్రేష్ఠమైనది అని చెప్పవచ్చును. సంపద లేకపోతే ఏమీ సాధించలేము. సంపదతో ఏమైనా సాధించగలము అనే వారి అభిప్రాయం. తమ 'నీతిశతకం'లో సంస్కృత కవి భర్తృహరి ఇలా పేర్కొన్నారు.

**యస్యాస్తి విత్తం స నరః కులీనః స పండితః సశ్రుతవాన్ గుణజ్ఞః।**
**స ఏవ వక్తా స చ దర్శనీయః సర్వే గుణాః కాంచనమాశ్రయన్తి॥**

ధనవంతుడైతే చాలు, అంధవికారుణ్ణి కూడా ప్రజలు మన్మథుడని పొగడ్తారు. తక్కువస్థాయి కల కుటుంబంలో జన్మించినా ఉన్నత వంశంలో జన్మించారంటారు. తన పేరును వ్రాయటం కూడా రాకపోయినా మహాపండితుడంటారు. ఆయనకు సంగీతగంధం కూడా లేకపోయినా, ఆయనలో సంగీతాన్ని ఆస్వాదించగల రసిక హృదయమున్నదంటారు. ఇదంతా ఆయనకున్న సంపద కారణంగానే. అందుకనే కొందరు సంపద ప్రధానమంటారు.

కాని మనం జాగ్రత్తగా పరిశీలిస్తే ఈ విధమైన ఆలోచన సరియైనదికాదు అని గ్రహించగలం. సంపద ఎంతకాలం ఉంటుంది? ఒక చక్రవర్తి కూడా ఓ క్షణంలో భిక్షాపాత్రతో ముష్టి ఎత్తుకోవడం ప్రారంభించవచ్చును. ఆ విషయాన్నే ఒక సంస్కృత శ్లోకంలో యిలా చెప్పారు

**ప్రాతర్భః జగతీతం చక్రవర్తీ సాయం న ఏవ విపినే జటిలస్తపస్వీ।**

ఉదయం చక్రవర్తిగా లేచే వ్యక్తి సాయంత్రానికి ఒక తపస్విలా మారవచ్చును. సంపద ఒక శ్రేష్ఠమైన వస్తువు అని భావిస్తే మనకంటె మూర్ఖులుండరు.

మరికొంతమంది అధికారం చాలా ముఖ్యమైన విషయం అనే అభిప్రాయం కలిగి ఉండవచ్చును. అధికారముంటే ఏమైనా చేయవచ్చని వాళ్లనుకుంటారు. ప్రభావ సంపన్న పదవులలోనున్నవారు అలా భావించడం మామూలే. కాని అధికారమున్నా అలా జరుగటం లేదు. అధికారమూ తాత్కాలికమే! మీ పదవీ కాలం ముగిసేదాకా అధికారముంటుంది. ఆ తరువాత ఆ వ్యక్తి మాట ఎవరూ వినరు. కాబట్టి అధికారానికి ప్రాముఖ్యమివ్వటం మంచిది కాదు.

అలాగే విలువైనవని మనం భావించే ఇతర వస్తువులు కూడా ఏ మాత్రం విలువలేనివే. ఒకాయన దగ్గర ఒక టేప్‌రికార్డర్ ఉన్నదనుకుందాం. పొరపాటున అది క్రిందపడి పాడైపోతే, అది ఎందుకూ పనికిరాదు. అన్ని భౌతిక వస్తువులకు ఈ విషయం వర్తిస్తుంది. కాబట్టి ఏది విలువైనది? ఏది ప్రస్తుతించవలసినది? ఆ భగవంతుడు కూడా ఈ ప్రశ్నకు తనకు తానే వేసుకుని పరోపకారమే ఉత్తమమని తీర్మానించుకున్నారు.

భగవంతునికి చేయవలసిన కర్తవ్యమంటూ ఏమీ లేదని మనకు తెలుసు. అందుకు కారణం ఆయన పరమాత్మ కాబట్టి. భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ ఇలా చెప్పాడు.

**న మే పార్థాస్తి కర్తవ్యం త్రిషులోకేషు కించన నానవాప్త మవాప్తవ్యం...**

'ముల్లోకాలలో నేను చేయవలసినదేమీ లేదు. పొందవలసినదీ లేదు. నాకు కావలసినది కూడా లేదు'

అయితే భగవంతుడు మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ, రామ, కృష్ణ మొదలైన అవతారాలను ఎందుకెత్తినట్లు! దీనికి కారణమొక్కటే! ఇతరులకు ఉపకారం చేయడానికే. రాక్షసులు ప్రజలను హింసిస్తున్నారు. అప్పుడు పుణ్యాత్ములైన ప్రజలను రక్షించటానికై భూలోకంలో అవతరించాలా? లేక ఇక్కడే ఉండాలా? అని భగవంతుడు ఆలోచించసాగాడు. రెండింటిలో ఏది శ్రేష్ఠం? ఒక త్రాసులో ఒకవైపు పరోపకారాన్ని, మరో వైపు ముక్తిని ఉంచినట్లుగా భావిస్తే పరోపకారమున్న వైపు క్రిందకు తూగినట్లు ఆయనకు తట్టింది. సంస్కృతంలో ఒకశ్లోకమిలా ఉన్నది.

**పరోపకృతి కైవల్యే తోలయిత్వా జనార్దనః ।**
**గుర్వీముపకృతం మత్వావతారాన్ దశాగ్రహీత్॥**

పరోపకారమే ముక్తి కన్న ఎక్కువభారంగా ఉండడంతో పరమాత్మ ఇతరులకు ఉపకారం చేయటానికై పదిసార్లు అవతరించాడు.

శ్రీరాముడు ఎన్ని కష్టాలను ఎదుర్కోవలసి వచ్చిందో! ఒక శక్తివంతుడైన చక్రవర్తి జ్యేష్ఠపుత్రునిగా జన్మించి కూడా, తన పట్టాభిషేదినం నాడే అంతా వదలుకుని అడవులకు పోవలసి వచ్చింది. భార్యతోనూ, తమ్మునితోను కలిసి వనానికి వెళ్లాడు. అక్కడా శాంతంగా జీవించి ఉన్నట్లయితే బాగుండేది. కాని అలా జరుగలేదు. మొదట్లో రాక్షసులతో యుద్ధాలు, తరువాత భార్యను కూడా ఎత్తుకుపోయారు. మానవాళి కోసమే ఈ కష్టాలన్నింటిని భరించాడు. ఆ కష్టాలను ఆయన భరించకపోయినట్లయితే రావణుని వధ జరిగేది కాదు. పౌరులు సురక్షితమైన జీవనాన్ని గడుపలేరు. ఋషులు, యజ్ఞయాగాదులను నిర్వహించలేకపోయేవారు. స్త్రీలు నిర్భయంగా జీవనం సాగించలేరు. రావణుని వధించి స్త్రీలకూ, ఋషులకు శ్రీరాముడు స్వేచ్ఛను ప్రసాదించాడు. ప్రజలకు సహాయపడి, బాధితులకు ప్రశాంతమయజీవనాన్ని ప్రసాదించుటకై శ్రీరాముడు ఈ కష్టాలను భరించాడు.

శ్రీశంకర భగవత్పాదాచార్యులు 32 సంవత్సరాలు మాత్రమే జీవించారు. తమ జీవితంలో ఎన్నో కష్టాలను అనుభవించారు. యావత్ హిందూదేశాన్ని ఈ మూల నుండా అ మూలవరకు మూడుసార్లు ప్రయాణించారు. ఆ రోజుల్లో ఆధునిక రవాణా సౌకర్యాలు కాని, వాహనాలు కాని లేవు. అందువలన ఆయన కాలినడకతోనే ప్రయాణించారు. అయినా నిర్భయంగా దేశమంతటా ప్రయాణించి, మహా విద్వాంసులతో తాత్త్వికపరమైన వాదోపవాదాలు కొనసాగించి, వారికి సనాతన ధర్మం యొక్క వాస్తవ బోధనలు ఎరుకపరిచారు. పరోపకారమే వారి యాత్రల ముఖ్యోద్దేశం. అట్టి ఉత్తమ లక్ష్యం లేనినాడు, ఆత్మజ్ఞాని అయిన శ్రీభగవత్పాదులు తపస్సులోనే తమ సమయమంతా గడిపేవారు.


**పరోపకృతిశూన్యస్య ధిఙ్మనుష్యస్య జీవితమ్**

పరోపకారబుద్ధి లేని మనుష్యుని జీవితం ధిక్కారానికి తగినది. ఇంత కఠినమైన పదాలు ఎందుకు ఉపయోగిస్తున్నా? పరోపకారం చేయని మనుష్యుని ప్రయోజనం ఏమిటి?

**జీవన్తు పశవో యేషాం చర్మాప్యుపకరిష్యతి**

పశువుల చనిపోయిన పిదప వాటి చర్మమైనా ఉపయోగపడుతుంది. కాని మానవుని చర్మం ఎందుకు పనికిరాదు. దానిని దహనమైనా చేయాలి లేదా ఖననం చేయాలి. అలా ఎవరికీ సహాయపడని మానవుని వలన ప్రయోజన మేమిటి; మన పూర్వీకులు ఇతరులకు ఆదర్శవంతంగా జీవించారు. మన రక్త నాళాలలో వారి నుండి వచ్చిన రక్తమే ప్రవహిస్తోంది. అటువంటి దివ్య పరంపరలో జన్మించిన మనం, ఇతరులకు సహాయపడకపోతే, మనం వ్యర్థమయ జీవనం కొనసాగించినట్లే!

గురువు యొక్క అనుగ్రహాశీస్సులతో, భగవత్కృపతో పరోపకార బుద్ధి మనకేర్పడుతుంది. అటువంటి అనుగ్రహం, కృపలేనివాడు ఇతరులను హింసిస్తూ, వారి బాధను చూసి సంతోషించే అసురుల ఆలోచనలు మన మనస్సులలో కలుగుతాయి. గురువుల అనుగ్రహాన్ని భగవత్కృపను పొందటానికై వారి సేవను భక్తిపూర్వకంగా చేయాలి. అలా వారిని సేవించుకొన్ననాడు మన మనస్సులు పరిశుద్ధమవుతాయి. పరిశుద్ధమైన మనస్సులో పరిశుద్ధమైన ఆలోచనలే ఉంటాయి. అప్పుడు మన జీవితాలు సార్థకమవుతాయి. భగవంతుని, గురువుని శరణుజొచ్చటమే ఏకైక ప్రేరకశక్తి. ●



## చెరగని నవ్వుల చిదానందుడు శివానందుడు!

1935–36 ప్రాంతంలో కొందరు మహర్షి రమణుని చిత్రపటం ఎదురుగా పెట్టుకుని భజన సంకీర్తనం చేస్తున్నారు. ఆ చిత్రపటం నుంచీ భగవాన్ రమణులు వచ్చి, భజనలో కూర్చున్న బాలుని బుగ్గలు నిమిరి అదృశ్యులయ్యారు. ఆ బాలుడే కందుకూరి శివానంద మూర్తి మహర్షులకు ముందుగనే పసి(డి) మనసు వారిని గ్రహిస్తారు. శివనాందమూర్తి చెక్కి స్పృశించిన రమణులు అనన్తరమ్ చిత్రపటంలోనే తిరిగి అంతర్లీనమయ్యారు.

చెక్కిలి నొక్కడమంటే వారి భవిష్యోన్నతిని నిర్దేశించడమే!

ఆయన మోమెపుడూ ఆనందములోనే నిమగ్నమై ఉంటుంది. భృగిటిపై గల ఆ విభూతి రేఖలు తెల్లటి మేఘ మాలికల్లా వెలుగు కాన్తులను విరజిమ్మి పోస్తుంటాయ్. మధ్యలోని కుంకమబొట్టు సూర్యబింబంలా దిశలన్నిటా సంజెపు సూర్యుని కెంపు కాన్తిని ఊర్ధ్వ అధోలోకాల్లోని చిక్కటి చీకటిని ఛిద్రం చేసినట్లుంటుంది. ఆ నవ్వు జవ్వనం ఆయన సచ్చిదానందుడంటుంది.

ఆయన శివానందమూర్తా, సచ్చిదానందమూర్తా అనే దిగ్భ్రమలో మనల్ని ముంచెత్తుతూంటుంది.

ఆయన తేజస్సులోని తొలికిరణం కరుణ, మలి కిరణం కృపతో కూడిన దయ. ఆయనకు ఇవ్వడమే తప్ప, పుచ్చుకోవడం తెలియదు.

# కఠోపనిషత్తును విశ్లేషించిన యోగి పుంగవుడు
# కందుకూరి శివానందమూర్తి మహోదయులు

మృత్యువే వారి అధీనంలో ఉంటుంది. ఎప్పుడు దేహత్యాగం చేయాలను కుంటారో అప్పుడే చేస్తారు.

**మహాభారతంలో భీష్ముడు తాను దేహ త్యాగం చేయాలనుకున్నప్పుడే త్యాగం చేసాడు. ఇయ్యది మహాత్ముల కొక్కరికే సాధ్యం.**

**2015** జూన్ 10న వారు దేహత్యాగం చేయాలను కున్నారు. ఇప్పటి కాయన దేహత్యాగం చేసి రెండు సంవత్సరముల నాలుగు నెలలు కావస్తున్నది. దేహ త్యాగానికి ముందుగా తన కుమారుడు బసవరాజుకీ విషయం చెప్పారు. వారి సమాధికి ఏర్పాటు చేయ మన్నారు. ఆ రోజున వారు వరంగల్‌లో నిర్మించుకున్న వారి ఆశ్రమంలోనే దేహత్యాగం చేసారు. అక్కడనే వారి సమాధి ఉన్నది. ఆదివ్యసమాధిని గురుధామం అంటారు. విశాఖ సాగరతీరం భీమిలిలోని ఆనందవనం ఆయన కెంత ఇష్టమో వరంగల్‌లోని గురుధామం కూడా వారి కంత యిష్టం. మహర్షులెపుడూ మహత్వములను గుర్తి స్తూనే ఉంటారు. – ఇందుకు నిదర్శనంగా ఈ విష యాన్ని ప్రస్తుతించి తీరాలని తెలియచేస్తున్నాం.

అట్టి చిదానందుణ్ణి దర్శించి వచ్చినవాడు సదానందుడే అవుతాడు. ఆయన్ను సదానందమూర్తియనడమే సబబుగా ఉంటుంది. చిర్రుబుర్రులేవీ ఆయన చెంతకు రావు.

అలాటి శాంతమూర్తీ, కరుణాహృదయుడూ, సద్గురు వరేణ్యుడైన కందుకూరి శివానందమూర్తిగారినెపుడు చూడటం? చూడగలమా– అంటే చూడగలం. ఆయన మన హృదయాంతరంగంలోనే ప్రతిష్టితుడై ఉన్నారు. నిత్యజపంలో, తపంలో వారికి అంజలి ఘటిస్తూండే వారికి వారి అనుగ్రహమూ, ఆశీస్సులూ, లభిస్తూనే ఉంటాయని అస్మదీయుల విశ్వాసం! ●




**దేశస్వాతంత్రం కోసం సాయుధ పోరాటం చేసిన సమరయోధులనెందరినో చెప్పుకుంటాం! కానీ సుక్షత్రియవీరునిగా పోరాడి వీరమరణం చెందిన**

# అల్లూరి సీతారామరాజును

**యావద్దేశం గుర్తించేటట్టు చేయడంలో విఫలమయ్యాం!**



**యావద్భారతరమూ గుర్తించదగిన విప్లవవీరుడు అల్లూరు సీతారామరాజు యని యెందరెరుగుదురు**

**తెలుగు యోధుడు-**

**సుభాష్‌బోసు కన్నా ధీరుడు!**

**ఆయన్ గన్ పట్టినట్లు ఈయనా గన్ పట్టాడు!**

బ్రిటిష్ దొరలను, ఉద్యోగులను గన్నుతో కాల్చి చంపాడు. పోలీసుస్టేషన్ను ఫలానా టైములో వచ్చి తగులపెడ్తానని పెట్టాడు. దొరికినవారిని దొరికినట్లు కాల్చేసాడు. కాకీ కనిపిస్తేచాలు ఏకేసేవాడు.

## రామరాజు సీతారామరాజు అయ్యిందిలా

సహ విద్యార్థి మద్దూరి అన్నపూర్ణయ్య 'పాఠాలపై శ్రద్ధ చూపవేమిరా; అని నిలదీస్తే 'ఇదీ విద్యేనా మన దేశ విద్యే నిజమైనది. నేను సన్యాసినై లోకోద్ధరణకు పాటుపడతా అనని టెంకాయకొట్టినంత ఖచ్చితంగా చెప్పిన మనీషి రామరాజు. పేరుకు 'సీత' చేరడానికి రెండు కారణాలు. ముఖ్యంగా చెపుతారు. విశాఖపట్నంలో చదువుతూ సీతను ప్రేమించి ఆ గుర్తుగా 'సీత' కలిపాడని ఒకటి. సీతమ్మ గుట్ట అన్న కొండమీద తపస్సు చేశాడు గనుక ఆ పదం చేరిందని రెండోది. ఏదేమైనా తుదివరకు ఘోర బ్రహ్మచర్యాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించగలిగిన మహత్తర మహర్షి సీతారామరాజు.

ఆధ్యాత్మిక పుష్పంగా చింతనలో పరిమళించిన రాజు 1916లో తీర్థయాత్రకు కాలినడకన వెళ్ళి కాశీ, గయ, ప్రయాగం, ఋషీకేశ్, హరిద్వార్ వంటి పుణ్యక్షేత్రాలు దర్శించాడు. అనేకమంది ప్రముఖులను కలిసి, వారి సంస్కృతీ సాంప్రదాయాలు తెలుసుకొన్నాడు. సంస్కృతం, హిందీ, ఉర్దూ, ఆంగ్లం నేర్చుకున్న భాషాజ్ఞాని, కాశీ, గయ పండితుల వద్ద జ్యోతిషశాస్త్రం, ఖగోళ శాస్త్రం, మంత్రతంత్రాలను అభ్యసించాడు. నిశ్చల తపస్సు కొరకు అడవులే అనుకూలంగా వుంటాయి గనక 1917 జూలై 17న కృష్ణదేవిపేట చేరాడు. అక్కడ తపస్సు చేస్తూనే మానవ సేవయే మాధవ సేవ అన్న సత్యదృష్టితో... రోగులకు వనమూలికా వైద్యం మొదలుపెట్టాడు.

మన్యంలో పాఠశాల పెట్టి చదువు చెప్పటం, గ్రంథాలయ స్థాపన వంటివి చేపట్టి అపర ధన్వంతరిగా... జ్ఞానబోధకుడిగా అక్కడి వారి మనసుల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకోగలిగాడు. కాలగమనంలో 'సత్వరన్యాయం, సామాజికాభివృద్ధి కోసం రాజు స్థాపించిన 'పంచాయితీలు' ప్రజలకు వరప్రసాదాలయ్యాయి. అదే సమయంలో 'మానవసేవ'కుగాను దొర కన్నెర్రకు గురై, కోర్టులో దోషిగా నిలబడ వలసివచ్చినా.. చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో... వ్యక్తిత్వంతో తనని తాను నిర్దోషిగా నిరూపించుకొన్నాడు. తెల్ల ప్రభుత్వం అతనిని తురుపు ముక్కగా వాడి, రాజు చేతులకు 'కుటుంబ సంకెళ్ళు' బిగించాలని ప్రయత్నించింది. కన్నతల్లి పుత్ర వాత్సల్యంతో... 'నాయనా... ఎంత చచ్చినా వీధి కుక్క 'పుండు'కు నాలుక వైద్యమే గతిరా! నువ్వీ ప్రజల్ని రక్షించలేవు. మాతో కొనసాగి, హాయిగా పెళ్లి చేసుకో' అని చెప్పింది. 'వీధి కుక్కల కన్నా హీనంగా భారతీయుల్ని చూస్తున్న ఈ గుంట నక్కల్ని వీధికుక్కలతో తరిమి, తరిమి మన్ను కరిపించి చూపిస్తానమ్మా! నువ్వు వెళ్ళిరా!' అని కుటుంబాన్ని ఎండ్లబండిలో సాగనంపి, తాను అడవుల కేసి సాగిపోయాడు.

## బ్రిటీష్ అకృత్యాలు..

విశాఖ, గోదావరి జిల్లాలో మన్య ప్రాంతాలలో నివసించే కోయలు, గోండులు, సవరలు వంటివారు పోడు వ్యవసాయం సాగుచేసుకుంటూ చింతపండు, పళ్ళు, తేనె వంటివి అమ్ముకొని బతికేవారు. అడవులలో కట్టెలు కొట్టుకోవడం నుండి, పశువుల్ని మేపుకోవటం దాకా బ్రిటిష్‌వారి శాసనాలు ప్రజలకు కడగండ్లు తెచ్చి పెట్టాయి! అటవీ శాసనాలు, నిబంధనలు... అమలు జరిపి రెవిన్యూ, పోలీసు, అటవీ ఉద్యోగులు ప్రజల్ని నానా హింసలపాలు చేయసాగారు. కొందరు మునసబులు, ముఠాదార్లు స్వార్థంతో గిరిజనులకు పెట్టినపాట్లు వర్ణనాతీతం.. ఇవన్నీ మన్య ప్రజల మనస్సుల్లో పాలకవర్గం మీద వ్యతిరేకతను రగిలించాయి... వీటికి తోడు... గూడెం డిప్యూటీ తసిల్దారు బాస్టియన్ అకృత్యాలు!

నర్సీపట్నం నుండి లమ్మసింగి వరకు ఘాట్‌రోడ్డు వేయిస్తూ కూలీలకు డబ్బులివ్వక – గొడ్డు చాకిరీ చేయించేవాడు. ఎదురు చెప్పినవారిని స్తంభానికి వేళ్లాడదీయించి, వారి కళ్ళల్లో, మర్మస్థలాలలో పండు మిరపకాయలు నూరిన గుజ్జును 'అద్దించి' నరకం చూపించేవారు. చింతపల్లి తాలూకాలోని 'నడింపాలెం' గ్రామంలో గాం గంటం దొర, గాం మల్లుదొర అనే అన్నదమ్ములున్నారు. గంటందొర బట్టెపానుకుల గ్రామానికి మునసబు. బాస్టియన్ అతన్ని వ్యక్తిగత స్వార్థంతో పదవి నుండి తొలగించి అతని భూముల్ని కూడా పరాధీనం చేశాడు. 'ఇదేమిటని' అడిగితే బూటుకాలితో తన్ని, అవమానించి 'నీ దిక్కున్న చోట చెప్పుకో'మని గెంటేశాడు. అలా 'పెదవలస' వాసి 'ఎండుపడాలు'కు కాంట్రాక్టు పనులిచ్చి పనులయ్యాక డబ్బులు ఎగకొట్టి పొమ్మంటే... ఈ పడాలు సీతరామరాజు దగ్గర తన గోడు వెళ్ళబోసుకున్నాడు. ఈ విధంగా బాధితులంతా ఒక్కచోట చేరి విరుగుడు కోసం ఆలోచన మొదలుపెట్టారు. పూర్తిగా పోరాటం చేస్తేగాని స్వాతంత్ర్యం రాదన్న నిర్ణయంతో వీరికి రాజు దగ్గరయ్యారు. అలా అంతా ఒక్కటై రాజు నేతృత్వాన ఉద్యమానికి శ్రీకారం చుట్టారు! ముందుగా మన్య ప్రజలకు 'మద్యపానం' కూడదని ప్రచారం చేశారు. అలాగే గ్రామాలలో తగాదాలు పడి కోర్టులపాలు కాకుండా, పంచాయితీ కోర్టులను ఏర్పాటు చేయించి తద్వారా సమస్యలను పరిష్కరించసాగారు. స్వదేశీ వస్త్రాలనే ధరించాలని ఉద్భోదించాడు. అడవుల్లో లభించే సకల సంపదలూ

మీవే! అనుభవించండి!' అని ప్రోత్సహించాడు. రాజు ప్రబోధాలు మన్యంవాసుల్లో గొప్ప పరివర్తన, నూతన చైతన్యాలను వెల్లువెత్తించాయి. అనేక లక్ష్యాలు వీటికి తోడై ఉద్యమానికి పదునుపెంచాయి.

ఇక తప్పనిసరై 'విప్లవదళం' సిద్ధమైంది. దీనిలో రెండు విభాగాలుండేవి మొదటిది 'సాయుధవర్గం' కాగా రెండవది 'వేగులవర్గం' ఈ దళాలకు ఆయుధాలు ముఖ్యమని 1922 ఆగస్టు 22న చింతపల్లి పోలీస్‌స్టేషన్‌పై దాడికి బయలుదేరాడు. పట్టపగలు– ఐదొందల మంది విప్లవదళం 'గాంధీజీకి జై' కొడుతూ వెళ్లి 'మిరపకాయ టపా'ను స్టేషనులోకి బాణంతో వదిలారు. పోలీసులు తోకజాడించారు. అక్కడున్న తుపాకులూ... మందుగుండు.. స్వాధీనపరచుకొన్నట్లు స్టేషను డైరీలో వ్రాసి, రామరాజు సంతకం చేసి మరీ వాటిని తీసుకొని వెళ్ళిపోయాడు.

ఇక మొదలు.. ఆ మర్నాడు కృష్ణదేవిపేట స్టేషన్ తర్వాత నాడు 'రాజవొమ్మంగి స్టేషన్' దద్దరిల్లుతున్నాయి. ఆయుధాలు దళం చేతుల్లోకి వశం అవుతున్నాయి. ఈ వార్తలన్నీ అందగానే విశాఖపట్నం నుండి రిజర్వు దళాలను కృష్ణదేవిపేట, రాజమండ్రి రిజర్వు అడ్డతీగల పార్వతీపురం రిజర్వుడు, నర్సీపట్నానికీ వెంటనే రప్పించింది ప్రభుత్వం!

'గిరిజన పోరును వెంటనే అణిచివేయండి' అంటూ మదరాసు గవర్నరు ఉత్తర్వులు ఫిరంగి గుళ్ళల్లా జారీ చేశాడు.

రామరాజు తన దళాలకు 'మాడుగుల'లో గెరిల్లాపోరాటంపై శిక్షణనిప్పించాడు. సెప్టెంబరు 3న 'ఒంజేరి ఘాట్' వద్ద.. విప్లవదళం విశ్రాంతి తీసుకొంటుంటే బ్రిటీష్ సైన్యం దాడికి దిగింది.. కాని విప్లవదళం ధాటికి తట్టుకోని సైనికులు తోక జాడించారు. రాజు కొండమీద తన 'విజయోత్సవసభ'ను విజయవంతంగా జరుపుకున్నాడు.

సీతారామరాజు తునిలోని తన బాల్య స్నేహితులు పేరిచర్ల సూర్యనారాయణ రాజుకు వ్రాసిన లేఖలో 'దేశ క్షేమం కోసం బ్రిటీష్ ప్రభుత్వంతో యుద్ధం అనివార్యమని భావిస్తున్నాను!' అన్నాడు.

1923 ఏప్రిల్ 7న అన్నవరంలో కాంగ్రెస్ కార్యకర్త చెరుకూరి నరసింహమూర్తికి కూడా జవాబు ఇస్తూ... 'ఈ విప్లవం మాతృదేశ విముక్తి కోసమే చేస్తున్నాను' అని విస్పష్టంగా ప్రకటించాడు. ఈ రెండు ఉదంతాలూ ఆయన వైఖరిని లోకానికి స్పష్టంగా తేటతెల్లం చేశాయి.

## మరొక ముఖ్యఘట్టం...

శత్రుదుర్భేద్యమైన దారుకొండలు.. గాలి కొండల మధ్యన 'దామనపల్లి ఘాట్' వుంది. అక్కడ సమీప శరభన్నపాలెం వైపున రాజు దళం సంచరిస్తున్నట్లు సమాచారం అందుకున్న బ్రిటీష్ సైనికాధికారులు స్కాట్‌కవర్డ్, హైటర్‌లు... రిజర్వుతో విప్లవదళాన్ని మట్టుపెట్టాలని సెప్టెంబర్ 24 తేదీన బయలుదేరారు. ఇరుకైన బాటలో సైన్యం మధ్యగా నడుస్తున్న సమయంలో 'గోకిరి ఎర్రేసు' పేల్చిన తుపాకి గుండు కవర్డ్ కణతగుండా దూసుకుపోయింది. హైటర్ తుపాకి యెత్తే లోపే మరో గుండు అతని గుండెను చీల్చుకుని అవేపుకు దూసుకుపోయింది. గోకిరి ఎర్రేసు గొప్ప తుపాకీ గురికాడు. ఇతనంటే రాజుకు అమితమైన అభిమానం! గంటం– మల్లుదొరల తరువాత ఇతడే రాజుకు అతి సన్నిహితుడు.

ఈ 'వేట' ఉదంతం.. ఒక తిరుగులేని విజయం అటు రాజుకూ, ఇటు తెల్ల ప్రభుత్వానికీ దిగమింగుకోలేని అవమానాన్ని సంక్రమింపచేసింది. చచ్చిన తన సైనికాధికార్ల శవాలను తేవటం వీలుకాలేదు. బ్రిటిష్ అధికార్లకి, చేసేదిలేక రాజుతో రాజీ చర్యలకు దిగి.. ఆయన విధించిన అపరాధ రుసుము (జరిమానా) 500/– రూపాయలు చెల్లించి, వారి శవాలను తెచ్చుకుని, మన్యంలోనే సమాధిచేశారు. మన్యసీమలోని ఆ సమాధుల్ని ఇప్పటికీ మనం చూస్తాం. 'రవి అస్తమించని ఓ బ్రిటీష్ సామ్రాజ్యమా? భారతదేశంలో అదీ తెలుగునేలమీద.. అదీ గోదావరి జిల్లాల అడవులలో.. సీతారామరాజు.. అనే ఒక పోరాటయోధుడికి, అపరాధం చెల్లించి శవాలను విడిపించుకున్న అపఖ్యాతి మనకూ అంటింది దేవుడా' బోరున ఏడుస్తున్నట్టుగా దర్శనమిచ్చాయ్.

రెండో ప్రపంచ యుద్ధంలో అఖండ కీర్తి నందిన, అరణ్య యుద్ధాలలో ఆరితేరిన 'మలబార్ స్పెషల్ రిజర్వు దళాలను' ఏజెన్సీకి రప్పించింది!

ఈలోగా 'అడ్డతీగల పోలీసుస్టేషనును అక్టోబర్ 15న ముట్టడించబోతున్నాను. దమ్ముంటే కాచుకోండి' అంటూ సి.ఐ.డి. శాఖలో పనిచేస్తూ తనకు దొరికిపోయిన



'సదావర్తె' ఆదినారాయణ' అనే పోలీసు అధికారి ద్వారా ప్రభుత్వానికి వర్తమానం పంపాడు రామరాజు. 'భారతీయ అధికారులెవరికీ హాని తలపెట్టవద్దు' అని తన ఉద్యమకారులకూ ఆదేశాలిచ్చాడు...

అనుకున్న ప్రకారం అక్టోబర్ 15న అడ్డతీగల స్టేషన్‌పై దాడి చేశాడు రాజు. ఈ దాడిలో... దూరంగా పారిపోయి ప్రాణాలు దక్కించుకోవటమే పోలీసులు సాధించిన అఖండ విజయం! ముందే ఆయుధాలు దాచిపేయడంతో, దళానికి ఆయుధాలు లభ్యమయ్యాయి. వెంటనే రంపచోడవరం స్టేషనుపై కూడా దాడి చేశాడు రాజు. అక్కడ ఆయుధాలు దొరకలేదు. పట్టపగలు నిర్భయంగా తాసిల్దారు కార్యాలయానికి నడిచి వెళ్ళాడు. పోలీసులూ... ఇతర అధికార్లు రాజుకు పాదాభివందనలు చేశారు. 'ఈ విప్లవ పోరాటం రెండేళ్లు సాగాక మనకి స్వరాజ్యం సిద్ధిస్తుంది. వచ్చిన చిక్కల్లా... భారత పోలీసులనే ముందు నిలబెట్టడం వల్ల... వారిపై కాల్పులు జరుపటం వీలు కావటం లేదు!' అని ఆ సందర్భంగా రామరాజు చెప్పింది. అడ్డయింది.

సీతారామరాజు ఇచ్చిన విప్లవ నినాదానికి ఆకర్షితుడై, విముక్తి పోరాటంలో చేరి, 'గెరిల్లాపోరు'లో ఆరితేరిన 'అగ్గిరాజు' (వేగిరాజు సత్యనారాయణరాజు) మెరుపు దాడుల ధాటికి బ్రిటిష్ దళాలు పలాయనం చిత్తగించేవి! సీతారామరాజును దేవుడిలా గౌరవించినందుకు 'అన్నవరం– శంఖవరం' గ్రామాలపై ప్రభుత్వం 4000/– రూపాయలు సామూహిక జరిమానా విధించింది!

1923 డిసెంబరులో కాకినాడలో జరిగిన 'కాంగ్రెస్ మహాసభ'లకు సీతారామరాజు 'సిక్కు యువకుడి' వేషంలో హాజరై, సైనికుల్ని 'వెర్రివెంగళప్పలు' చేసిన వైనం మరో గొప్ప ఘట్టం! రాజు నడిపిన పోరులో 'ఎర్రమిరపకాయ టపా'కి గొప్ప పరమార్థం, అర్థం కూడా వుంది. ఒకనాడు ప్రజల మర్మావయాల్లో మిరపకాయల గుజ్జే కదా అధికారులు కూరారు... ఆనాడు ఈ అమాయకులు 'ఎర్రమిరపకాయ' చూస్తేచాలు... 'ముద్దిమంట' గుర్తొచ్చి వణికిపోయేవారు. అదే మిరపకాయ రాజు బాణానికి కట్టి 'టపా' పండించేవాడు. దాని కర్థం 'టిట్‌ఫర్ టాట్' ఈ టపాల ఉదంతాల తర్వాత.. అధికారులు ఇంట్లో ఎర్ర మిరపకాయ కనిపిస్తే చాలు అదిరిపడేవారు.

## రూథర్‌ఫర్డ్ జులుం...

రామరాజు మాటనూ.. కట్టుబాటునూ గాలికొదిలేసి, దుర్వ్యసనాలపాలైన గాం మల్లు పోలీసులచేతికి చిక్కాడు. అతన్ని ద్వీపాంతర శిక్షతో అండమాన్ దీవులకు సాగనంపింది ప్రభుత్వం! ఈ పరిణామం రాజుకు చాలా మనస్తాపం కలిగించింది. 'ఇది ఎందువల్ల జరగకుండా వుండాల్సింది' అని చాలా మదనపడ్డాడు.

మన్యం విప్లవాన్ని అణచడానికి అస్సాం రైఫిల్స్‌కు చెందిన రెండు కంపెనీలను రప్పించారు! ఆ దళాలను నడపటానికి 'రూథర్‌ఫర్డ్' అనే గుంటనక్కను 'స్పెషల్ కమిషనర్ ఇన్‌చార్జిగా ప్రభుత్వం గుంటూరు నుండి రప్పించింది. గుంటూరు వీరుడు 'పల్నాడు హనుమంతు'ని వెన్నుపోటుతో గొంతుకోసిన ఘనచరిత్రగల మేకవన్నెపులి ఈ రూథర్‌ఫర్డ్! రావటంతోనే 'రాజును పట్టి ఇస్తే పదివేల బహుమతి'ని ప్రకటించాడు. గంటం దొరతలకు 2500/– రూపాయలు, **(తరువాయి 12వ పేజీలో)**



# నిరతాన్న దానప్రదాయిని డొక్కా సీతమ్మ

## -దొంగతనానికి వచ్చిన దొంగను కూడా సన్మార్గ వర్తనుణ్ణి చేసింది-



గన్నవరం అక్విడెక్టు సమీపం లంకల గన్నవరంలో ఉండే డొక్కా సీతమ్మగారు నిరతాన్న దాన ప్రదాయిని. ఆ రోజు ఆమె యింటికి ఎవరూ భోజనానికి రాకపోతే ఎంత అర్ధరాత్రి అయినా సరే లాంతర్ వెలిగించుకుని అక్విడెక్టు దగ్గరకు వెళ్ళేది. ఎవరైనా ఆకలిగొన్నవారు వస్తున్నారేమోనని చూచి, వారిని యింటికి తీసుకొని వచ్చి, అన్నం వొండిపెట్టేది. ఎంత అర్ధరాత్రి అయినా వొండిపెట్టడానికి బద్ధకించేది కాదు.

ఒకనాడు ఎవరూ రాలేదు. అర్ధరాత్రి కూడా అయింది. సీతమ్మగారు చేత లాంతరు పట్టుకుని అక్విడెక్టు వద్దకు వెళ్ళింది. అప్పుడే ఓ దొంగ సీతమ్మగారింటిని దోచుకుందామని వస్తున్నాడు. వాణ్ణి చూచి- 'నాయనా! రారా! ఆకలిగా ఉన్నావా!రా! మాయింటికి రా! ఇపుడే వొండి నీకు వేడి వేడి భోజనం పెడతాను – అంటూ ఇంటికి తీసుకుని వెళ్ళింది. వాడు తన పాచిక పారిందనుకుంటూ వెళ్ళాడు. ఆమె వొండి వేడి వేడి బువ్వను వొడ్డిస్తూంది. లాంతర్ వెల్తురులో ఉప్పు అదీ సరిగ్గా సరిపోయిందో లేదో- అంటూ దీపం వెల్తురుకు ఉప్పును చూపిస్తూ వడ్డిస్తూంది. 'ఏంవిటి అవ్వా! ఉప్పును అలా దీపం వెల్తురుకు చూపిస్తున్నారెందుకు?' అని అడిగాడు.

'ఏంవీ లేదు నాయనా! నేనిలా దీపానికి చూపించి, ఉప్పును వొడ్డించాననుకో నీవు నిండు నూరేండ్లు ఆరోగ్యంగా జీవిస్తావు!' అన్నది.

దొంగతనానికి వచ్చిన వాడి కళ్ళు నీళ్ళతో నిండిపోయాయ్. దుష్టబుద్ధితో వాడు వొచ్చినా, సద్బుద్ధితో వాడి ఆయుష్షును ఆవిడ కోరుకుంటూంది. వెంటనే వాడు ఆవిడ కాళ్ళమీద పడి, 'అవ్వా! నన్ను క్షమించు. దొంగనైన నన్ను తల్లి మనసుతో నీవు ఆశీర్వదిస్తున్నావు! నీ మనసు నా తల్లిని మించిన చల్లని మనసు. నేను నీ మంచి మనసు నెరుగక దొంగతనానికి వచ్చాను. నీవు పెద్ద మనసుతో నన్ను ఆశీర్వదిస్తున్నావ్. నూరేండ్లు సుఖంగా బ్రతకాలంటున్నావ్! నేను దొంగను. నన్ను క్షమించు. ఈ రోజు నుంచీ దొంగతనం చేయను. నా పాదాలంటి ప్రమాణం చేస్తున్నాను- అంటూ నమస్కరించి వాడు వెళ్ళిపోయాడు. ●

**(11వ పేజీ తరువాయి)** మల్లు తలకు 1000/ – రూపాయలు గోకిరి ఎర్రేసు తలకు 500/– బొంకుల మొదిగాయి తలకు 500/– బహుమతుల ఖరీదు కట్టీ ఊరూవాడా ఈ సంగతి దండోరా వేయించాడు.

మన్యం అధికారం స్వీకరించగానే రూథర్‌ఫర్డ్ లెఖ్ఖలేనన్ని అకృత్యాల అంకాలకు తెరలేపాడు. 'సీతారామరాజు'ను ప్రజలు తమ గుండెల్లో గుడికట్టి ప్రతిష్ఠించుకున్నారు. ఐతే గుండెల్లి చీల్చి వెదకండి దొరక్కమానడు అన్నాడు. రాజు పట్టుబడకుండా మన్యంలో ఎవడూ సుఖపడకూడదు' అంటూ ఆదేశాలిచ్చి, అనేకమంది ముఠాదార్లను మునసబులను నిర్భంధించాడు. విప్లవకారుల కుటుంబ సభ్యులనూ, పనిలోపనిగా, చుట్టుపక్కల ఇళ్ళవాళ్ళనూ కూడా చిత్రహింసల పాలుచేయించాడు. గ్రామాలను తగులబెట్టించాడు. స్త్రీలను చెరపట్టించాడు. పిల్లలు వృద్ధులు అన్న బేధం లేదు... ఆహారం బైట ప్రాంతాల నుండి రాకుండా అడ్డగించారు. ఒక్కమాటగా.. సీతారామరాజు అనే చిట్టెలుక అంటూ.. మన్యం అనే ఇంటికే నిప్పటించాడు.

**వందే... మా... తరం...**

ఈ క్రమంలో 1924 మే 6వ తేదీన 'మాదేరు' ప్రాంతంపైన మలబార్ స్పెషల్ పార్టీ ఉపేంద్ర పట్నాయక్ నాయకత్వాన దాడి చేసి, అస్వస్థుడుగా వున్న 'అగ్గిరాజు'ను బంధించారు. అమాయకులైన సహచరులు మరి కొందర్నీ కాల్చి చంపాడు. ఈ దారుణ మారణకాండ చూసిన రామరాజు చలించిపోయాడు. 'అయ్యో! మాతృదేశమా... నీ చెర విడిపించాలనుకున్న నా సంకల్పం నీ బిడ్డలకే కత్తుల పంజరమయ్యిందా? నీ విముక్తికీ నీ బిడ్డలు కడగండ్లు పోగొట్టడానికే 'నా శిరస్సును' కోసి పుష్పంగా నీ పాదాల చెంత సమర్పించటానికి సమయం ఆసన్నమైందా? ఐతే నేనందుకు సిద్ధమే' అన్నాడు.

1924 మే 7న సీతారామరాజు 'మంప' గ్రామం వచ్చాడు. తనని పట్టుకొని ప్రభుత్వానికి అప్పగించవలసినదిగా గ్రామ మునసబును కోరాడు. మునసబు ఒప్పుకోలేదు. మంప గ్రామ సమీపాన వున్న 'వాగు'లో స్నానం చేసిన రాజు.. తన ఉనికిని గూర్చి సమీప 'సైన్యం' కంటబడేలా నిలబడి సూర్యనమస్కార మాచరిస్తున్నాడు.

ఈస్టుకోస్టు దళానికి చెందిన జమేదార్ కంచు మీనన్ చూసి రాజును బంధించాడు. 'మాయమై'పోతాడని మంచానికి కట్టి 'కొయ్యూరు' (రాజేంద్రపాలెం) తీసుకొచ్చి, అదే పాటును చెట్టుకు కట్టి ఉంచగా, మేజర్ గుడాల్, తుపాకితో వళ్ళు ఛిద్రం చేశాడు.

'వందేమా... త...రం' అంటూ ఒక సరికొత్త తార నింగికెగసింది!!

27 యేళ్ల చిన్నవయస్సులోనే దీన జనుల కోసం ప్రాణలర్పించిన రామరాజు ప్రజల మనస్సుల్లో మరణమెరుగని 'చిరంజీవి' అయ్యాడు! 1924 మే 8న రాజు పార్థివశరీరానికి దహన సంస్కారాలు జరిపించి మే 12 తేదీన సీతారామరాజు మరణించినట్లు పత్రికలకు ప్రకటన జారీ చేసింది బ్రిటిష్ ప్రభుత్వం! వేగుల ద్వారా ఈ వార్త గంటం దొర గుండెకు శరాఘాతంలా తగిలింది. 'రాజు.. నీ వెంటే నేనూ' జూన్ 7వ తేదీన పోరాటానికి తలపబడతానని వీరమరణం పొందాడు.

మరో నాలుగు రోజులకే గోకిరా ఎర్రేసు పట్టుబడిపోయాడు.

బొంకుల మోదిగాడు దొరికిపోయాడు. ఎండుపడాలు గ్రామస్తులతో జరిగిన పోరులో హతమయ్యాడు!

అల్లూరి సీతారామరాజు బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా, దేశస్వాతంత్ర్యం కోసం చేసిన ఈ సాయుధపోరాటం రెండేళ్లకే ముగిసినా... భారత స్వరాజ్య విప్లవాలకూ.. పోరాటాలకూ 'కరదీపిక'గా నిలిచింది! భారతవీరులు శౌర్య పరాక్రమాలకు ఈ సీతారామరాజే 'ప్రతీక'గా నిలిచిపోయాడు!

*(పినాకపాణి గారికి కృతజ్ఞతలు)*

రుచికి, సువాసనకి, ఆరోగ్యానికి నాణ్యమైన
"అజంతా"
వక్కపొడి
రవికుమార్ అండ్ కంపెని - చెన్నై
044 25204046, 26171341



# శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు



111

## పదునెనిమిదవ అధ్యాయము - మోక్ష సన్న్యాస విభాగయోగము

**66. సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ**
**అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః**

**వ్యాఖ్య :** ఈ శ్లోకము చాలా ముఖ్యమైనది. దీనిని చరమశ్లోకమని యందురు. ఋష్యాది న్యాసములలో ఈ శ్లోకము యొక్క మొదటి పాదము శక్తియనియు, రెండవపాదము కీలకమనియు చెప్పబడినది. దీనిచే ఈ శ్లోకము యొక్క ప్రాధాన్యము వెల్లడియగుచున్నది. గీతాశాస్త్రము యొక్క తత్త్వబోధయందలి తుది శ్లోకము గనుక సారమంతయు నిమిడ్చి భగవాను డిద్దానిని చెప్పివైచిరి. ఇందు తెలుపబడిన భగవచ్ఛరణాగతి, ప్రపత్తి సాధకులకు అతి ముఖ్యమైనది. వైష్ణవులీ శ్లోకమును అతి ప్రధానముగా నెంచి మంత్రమువలె సదా దీనిని జపించుచుందురు.

'సర్వధర్మాన్ పరిత్యజ'– నిత్యనైమిత్తికాది సమస్య ధర్మములకంటెను, కర్మలకంటెను భగవచ్ఛారణాగతి ఎన్నియోరెట్లు అధికఫలములను గలుగజేయును. ఆ చిన్నచిన్న ధర్మములు, కర్మలు అన్నియు పుణ్యమును గలుగజేయును. భగవచ్ఛరణాగతి మోక్షమునే కలుగజేయును. ఆయా ధర్మములన్నింటియొక్క కర్మలన్నింటియొక్క ఫలితము శరణాగతి యొక్క ఫలితముననే ఇమిడియున్నది. (నూటిలో పది ఇమిడి యున్నట్లు) కావుననే భగవానుడు ఆ స్వల్పకార్యము లన్నిటిని విడిచిపెట్టి అనంత మోక్షఫలమును గలుగజేయుదానినే పట్టుకొనుమని బోధించిరి. 'మామేకమ్'– అని చెప్పుట వలన భగవంతుడు నొక్కరినే ఆశ్రయించిన చాలును, సమస్త కర్మ ధర్మములను ఆశ్రయించినట్లే యగునని విదితమగుచున్నది. చెట్టు మూలమును తడిపినచో శాఖాపత్రాదులన్నిటిని తడిపినట్లే యగునుగదా! పైగా పెక్కుమార్గములు, కర్మలు, ధర్మములు గజిబిజిగానుండి మనస్సునకు విక్షేపమును గూడ కలుగజేయవచ్చును. కాబట్టి ఒక్కదానినే ఆశ్రయించుట శ్రేయస్కరము. ఆ ఒక్కటి యేది? దేనిని తెలిసికొనినచో సమస్తము తెలియబడినదగునో, దేనిని పొందినచో సమస్తము పొందబడినదియగునో,అట్టి ఆత్మ వస్తువును, బ్రహ్మ వస్తువును (భగవంతుని) ఒక్కరిని ఆశ్రయించిన చాలు. ఇతర గొడవలతో, ఇతర సాధనలతో, ఇతర ధర్మములతో, ఇతర కర్మలతో పనిలేదు. కావుననే వాని నన్నింటిని వదలి తననొక్కనినే శరణుబొందుమని భగవాను డుపదేశించిరి.

'అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి'– అయితే కొందఱిట్లు ప్రశ్నించవచ్చును– అన్ని కర్మలు, ధర్మములు వదలుకొని భగవంతుని ఆశ్రయించినచో అతడు మాకేమి యొసంగగలడు? అని. అందులకు శ్రీకృష్ణభగవానుడు సూటియైన సమాధానమిచ్చిరి– 'అట్లు నన్నాశ్రయించినచో మీ యొక్క సమస్తపాపములనుండి,బంధములనుండి మిమ్ములను విముక్తునిగా జేసెదను'–అని. 'సర్వపాపేభ్యో'– అని చెప్పుటవలన ఏ ఒక్క పాపమునుండియో కాదనియు సమస్త పాపములనుండియు విడుదల పొందించెదననియు హామీ యిచ్చిరి– అనగా సంపూర్ణముగ బంధవిముక్తునిగ జేసెదనని చెప్పిరి. మనుజున కింతకంటె నధికముగ కావలసినది యేమున్నది? జనన మరణాది బంధమునుండి తప్పించుకొనుట, కర్మపాశమునుండి విముక్తుడగుట ఒక్కటియే అతనికి కావలసినది. అది కలుగజేసెదనని భగవానుడు ప్రతిజ్ఞ చేసిరి. అయితే యెవరికి? అందఱికిని కాదు. అందరును భగవంతుని బిడ్డలు అయియున్నప్పటికినీ ఎవరు చేయిజాచి అతని నాహ్వానింతురో వారినే పట్టుకొని తన యొడిలో కూర్చుండబెట్టుకొనును. ఎవడు సమస్తవాంఛలను, కర్మలను, ధర్మములను వదలి తన్ను (భగవానుని, లేక ఆత్మను) ఒక్కనినే శరణుబొందునో, శరీరవాఙ్మనంబులచే తననే ఆశ్రయించునో, అనగా దృశ్యవస్తువులను, దృశ్యవిషయం సబంధ కర్మలను, ధర్మములను త్యజించి దృగ్రూపమగు ఆత్మనొకదానినే అవలంబించునో అట్టివానిని మాత్రమే సంసారబంధ (పాప) శృంఖలములనుండి విడివడ జేసి తరింపజేసెదనని శ్రీకృష్ణమూర్తి అసందిగ్ధముగ చెప్పివైచిరి.

దీనిని బట్టి జీవుడు నెరవేర్చవలసినదానిని నెరవేర్చినచో భగవంతుడు తానీయవలసినదానిని ఇచ్చునని స్పష్టమగుచున్నది. ఈ శ్లోకమందలి మొదటి పాదము జీవుని కర్తవ్యమును సూచించును. రెండవపాదము భగవంతుడు ఒసంగు ప్రతిఫలమును సూచించును. దేవుడు తాను చేయవలసినది చేయనిచో భగవంతుడు తానొసంగవలసినదాని నొసంగరు. జీవుడు పరమాత్మనాశ్రయించనిచో, దృశ్యపదార్థములను మాత్రమే అంటిపెట్టుకొనినచో పరమాత్మ మాత్రమేమి చేయగలరు? ప్రకృతియందొకానొక అప్రతిహతనియమమును భగవాను డేర్పఱచిరి. అది యేదనగా– పాపముచే దుఃఖము, పుణ్యముచే సుఖము, జ్ఞానముచే లేక భగవచ్ఛరణాగతిచే మోక్షము కలుగును. ఎవరు ఏ విధముగ నాచరించుదురో వారావిధమగు ఫలితమునే అనుభవించుదురు. ఇందు భగవంతుని పక్షపాతమేమియులేదు. 'చేసుకున్నవారికి చేసుకొన్నంత మహదేవ' అందురు.

'సర్వధర్మాన్ పరిత్యజ్య'– అను వాక్యమునకు మఱియొక అర్థమున్ను కలదు. 'దృశ్యభావనలన్నింటిని వదలి దృగ్వస్తువగు ఆత్మనొకదానినే శరణుబొందుము' అనియు చెప్పవచ్చును. ఇది ఇంకను శ్రేష్ఠమైన అర్థము. త్యాగముచే మోక్షము లభించునను శాస్త్ర నిర్ణయము నిది చక్కగ పోషించుచున్నది. ఒక దానిని త్యజించనిదే మఱియొకటి లభించదు. దయ్యమును పట్టుకొనినచో దేవుడు లభించదు. దేవుని పట్టుకొనవలెనని దయ్యమును (దృశ్యరూప పిశాచమును) వదలవలెను. అనగా దృశ్యమును గూర్చి, అనగా క్షేత్రమును గుఱించిన భావములను త్యజించి క్షేత్రజ్ఞుడగు పరమాత్మను శరణుబొందవలెను.

ఈ శ్లోకమున సమస్త ధర్మములను వదలుమని చెప్పినంత మాత్రాన అధర్మము నాచరించవలెనని అర్థము కాదు. లేక ధర్మములను వదలి సోమరిగ నుండుమని కాదు. మహాధర్మమగు భగవచ్ఛరాణగతిలోనే, ఆత్మాశ్రయములోనే తక్కిన అవాంతర ధర్మము లన్నియు అంతర్భూతములైయుండును గావున– 'శతేపంచాశత్' (నూరులో యాభై యిమిడియుండును అను) న్యాయము ననుసరించి అట్టి మహద్ధర్మము నాశ్రయించువారు చిన్న చిన్న ధర్మములను ప్రత్యేకముగ ఆచరించ నవసరములేదనియు, దాని నొక్క దానిని చక్కగా పాలించిన చాలుననియు చెప్పుటయే యగును. ఇచట పెద్ద ధర్మమున్నపుడు చిన్న ధర్మమును పట్టుకొననవసరములేదని చెప్పుటయే కాని, చిన్నధర్మమునందు అసలు ఏమియు సత్తువలేదనికాని, దానిని వదలి సోమరిగా నుండుమని కాని అర్థము కాదు. కాబట్టి పదములను జాగ్రత్తగా అన్వయించుకొనవలెను.

'మాశుచః'– 'ఈ సత్యమును తెలిసికొని భగవచ్ఛరణాగతి యొనర్చి ఇక యేమాత్రము శోకింపకుము' అని శ్రీకృష్ణమూర్తి అర్జునున కానతిచ్చిరి. దుఃఖరహితమగు శాశ్వత ఆతంమపదము, భగవంతుని స్థానము లభించుచున్నపుడు, ఇక శోకమున కాస్కారమే లేదు. దృశ్యము నాశ్రయించువారిని, నశ్వరవస్తువులను నమ్ముకొనువారిని శోకము బాధించునేకాని, శాశ్వతమగు ఆత్మను, భగవంతుని ఆశ్రయించువారిని కాదు. వారు నిత్యము పరమానందమునే యనభవించుదురు. కనుకనే 'నన్నాశ్రయించినచో ఇక నీవు దుఃఖపడవలసిన అవసరము లేదనియు, కాబట్టి శోకించవద్దు (మాశుచః) అనియు అర్జునునకు శ్రీకృష్ణమూర్తి బోధించుటకు కారణము.

'అశోచ్యానన్వశోచస్త్వమ్'– అను శోకరాహిత్యబోధ ద్వారా గీత ప్రారంభమై 'మాశుచః' అను శోకరాహిత్యవాక్యముతో అంతమైనది కావున గీతా లక్ష్యము శోకరాహిత్యమే యని స్పష్టపడుచున్నది. దుఃఖరాహిత్యము, ఆనందప్రాప్తి– సంసార దుఃఖశమనము, బ్రహ్మానంద ప్రాప్తి– ఇవియే గీతాలక్ష్యములు. అట్టి లక్ష్యములను జీవులచే బొందింపజేయుటయే గీత యొక్క ఆశయము.

ఈ శ్లోకమునందు అతి సులభమైన భక్తి, ప్రపత్తి, శరణాగతి మాత్రమే ముక్తికి హేతువుగ తెలుపబడుటచే ఇక గొప్ప గొప్ప శాస్త్రములు చదువలేనివారు పాండిత్య ప్రతిభలేనివారు, చదువురానివారు మోక్షమునకూ దిగులునొందవలసిన పనిలేదనియు, నిర్మల దైవభక్తి యొక్కటుండిన చాలుననియు తెలియుచున్నది.

*(తరువాయి వచ్చే సంచికలో)*



# శ్రీదత్త విజయానంద తీర్థస్వామి

శిష్యుడు ఉత్తముడైన గురువునణ్వేషించినట్లుగానే, గురువుకూడా ఉత్తముడైన శిష్యునికై అన్వేషిస్తూంటాడు. దత్తోపాసకులు శ్రీశ్రీ గణపతి సచ్చిదానందస్వామివారు ఎన్నుకున్నటువంటి ఉత్తమ శిష్యుడు శ్రీశ్రీ దత్త విజయానంద తీర్థస్వాములవారు. పూజ్యశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీవారెన్నుకున్న శిష్యులు శ్రీశ్రీ దత్త విజయానందస్వామివారు. పరమ పూజ్యశ్రీ గణపతి సచ్చినదానందస్వామివారు కరకమలములతో శిష్యుణ్ణి ఆశీర్వదించి శ్రీగణపతి సచ్చిదానంద దత్త ఆశ్రమానికి ఉత్తరాధికారిగా నిర్ణయించారు.

శిష్యుని ముఖ చంద్రిక, అతడి జాతక జాబిలి వెలుగునూ, జ్ఞానాసక్తి గుణ విశేషతనూ గ్రహించి, వేద విజ్ఞానోపనిషత్తులో తర్ఫీదు నిచ్చారు. నిష్ణాతుడయినాడని, నిర్ధారణ చేసుకున్న తరువాతనే ఉత్తరాధికారిగా నియమించారు.

ఇది శిష్యులందరకూ లభించే అవకాశం కాదు.

శ్రీరామునిలోని గుణగణ శౌర్య సంపదను గ్రహించిన తరువాతనే విశ్వామిత్రుడు శ్రీరాముణ్ణి తన శిష్యునిగా చేసుకున్నాడు. అస్త్రశస్త్ర విద్యలన్నీ నేర్పి శౌర్యశాలిని చేసాడు.

దత్త సాంప్రదాయానికి పెద్దపీట వేసిన గురువరేణ్యులు పూజ్యశ్రీ శ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి అనుంగు శిష్యులు శ్రీశ్రీశ్రీ దత్త విజయానందస్వామివారు గురువులకు తగిన శిష్యులు. మంచి రచయితలు. వారు వ్రాస్తున్న 'శ్రీరామచరితమే అందుకు నిదర్శనం.

రామాయణ గ్రంథాన్ని రాముని కాలంలోనే వాల్మీకి మహర్షి వ్రాసి ఎంతటి ఘనకీర్తిని పొందారో విజయానంద తీర్థులు గణపతి సచ్చిదానందస్వామి కాలంలోనే రచించి, వారి ఆశ్రమమా(న)స పత్రికలో వ్రాస్తూ, పఠితల మనస్సుల్లోను ప్రతిష్ఠితమై ఉన్నారు. రామాయణ గ్రంథాన్ని ఎందరో మహానుభావులు పవిత్ర సంకల్పంతో వ్రాస్తున్నపటికినీ, విజయానందస్వామి సుందరబాణి పఠితల మనస్సుల్లో చక్కని ప్రశంసా హర్షాన్ని పొందింది. స్వాతివర్షపు చినుకుల్లా ఉల్లాస మొందిస్తూనే ఉన్నది. అందుకు నేనొక సాక్షీభూతుణ్ణీ, పాఠకాభిమానుణ్ణీ!

మూలంలోని భావాన్ని చెదరకుండా మూలానికే మూల్యాభరణంగా వారి కలం సాగుతూంది.

మోము ఎంత అందంగా ఉన్నప్పటికినీ, ముక్కుకు ముక్కెర (ముక్కు పుడక) అందం కూర్చినట్లు, వారి కలం హలంలా సాహితీ సేద్యం చేస్తున్నదన్నది ఇందేవీ అతిశయోక్తి లేదు సరికాదు కదా, సరిసమంగా వర్ణించలేకపోయానేమో నన్న తక్కువతనం నన్ను బాధిస్తుంది.

వాల్మీకీ! నీవు వల్మీకంలో ఉన్నావో, అంతరిక్షంలో సౌధం నిర్మించుకుని ఉన్నావో తెలియదు కానీ, విజయానందులు, నీ రామ కావ్యానికి వన్నెలు కూరుస్తున్నారన్నది నిజమయ్యా! నా మాట నూటికి నూరుపాళ్ళు సత్యమని విశ్వసించుమయా! ●

# అలనాటి 'అమ్ములు' ఇలనాటి 'అమ్మ'గా ఖ్యాతి పొందింది!

## ఇలా ఎందరి హృదయాల్లో అమ్మగా కమ్మని అమ్మదనం ఆర్జించిందో! ఆమె అంతిమయాత్రే నిరూపించింది!

దేశ మహిళా నేతల్లో అగ్రశ్రేణి అమ్మ! ఆమె ఎంతోమంది మనస్సుల్లో 'అమ్మ'గా ప్రతిష్టితమయింది. ఆమె తల్లి వేదకు నేనంటే ఎనలేని గౌరవం. అడయార్ గాంధీనగర్‌లో ఉన్నప్పుడు నేను ఎన్నో పర్యాయములు వెళ్ళాను. అప్పుడామెకు సినిమాలతో సంబంధం లేదు. ఆమె సోదరి విద్య వాంప్ పాత్రల్లో జనాకర్షితరమైన నటీమణి. ఆమె 'ఎన్‌వీడు' చిత్రంలో నటించేటప్పుడు స్టూడియోలకు వెడుతూండేది. సినీమాల్లో నటించాలనెడి అభిప్రాయం అప్పుడామెకు కలుగలేదు. చిన్నపాపగా జయను చూస్తూ సంబరపడేది కానీ నటి కావాలని అనుకోలేదు.

నిజం చెప్పాలంటే సంధ్య చక్కటి సౌందర్యవతి. సౌందర్యానికి జోడుగా సుగుణత్వం అలవడింది. ఆమె భర్త (జయతండ్రి) ఎప్పుడో మరణించాడు. ఆమె ధ్యాస అంతా జయ పైననే ఉండేది. జయ అభిరుచిని గ్రహించి, సంధ్య జయకు నృత్యంలో శిక్షణ యిప్పించారు. ఆమె అరంగేట్రమ్ ఆళ్వార్‌పేట రోడ్డులోని మైలాపూరు అకాడమిలోనే జరిగింది. ఆ సభకు శివాజీగణేశన్ ముఖ్య అతిథిగా వచ్చినట్లు గుర్తు.

తెలుగు పి.ఆర్.వో.గా నేనూ, తమిళ పి.ఆర్.వోగా ఆనంద్ వ్యవహరించాం. అటు తరువాత ఆమె సినిమా రంగం ప్రవేశించిన తరువాత నాకు అంతటి సన్నిహితత్వం లేదుగానీ, ఆమె నటించిన పి.ఏ.పి (ప్రసాద్ ఆర్టు పిక్చర్సు) వారి 'మనుషులు– మమతలు' వెండితెర నవలను నేను వ్రాసాను. విఠలాచార్య దర్శకత్వం వహించిన 'చిక్కడు దొరకడు' చిత్రానికి నేనే పి.ఆర్.వో.గా ఉన్నాను. అయినా ఎందుకో నేను ఆ సినిమా నిర్మాణ షూటింగ్‌కు సెట్లకు వెళ్ళేవాణ్ణిగాను. తమ్మినేని కృష్ణమూర్తి నిర్మించిన తొలి చిత్రానికి కూడా నేను పి.ఆర్.వో. ఆ చిత్రంలోనే ఆమె శోభన్‌బాబు జోడీగా నటించింది. అప్పుడే వారొకరికి ఒకరి కష్టసుఖాలను చర్చించేవారు. మనస్సు విప్పి మాట్లాడుకునేవారు. ●







# అన్నపూర్ణ వంటి ఆంధ్రదేశంలో అన్నార్తులున్నారా?

## -వరి పండిచేం వరి చేనులకు చెరువుగా ఉండే చెరువుల్లో చేపలూ రొయ్యలనూ పండిస్తున్నారా?-

**వినువారి చెవులు వినికిడి కోల్పోతున్నాయ్**
**చూచినవారి కళ్ళు చెమ్మగిల్లుతోన్నాయి. అక్కటా! ఆంధ్రదేశంలోని కొన్ని గ్రామాల పరిస్థితి యెలా ఉన్నదో ఆలోచించండి.**

పంటలు పండించి, దేశీయులకు ఆహారధాన్యాలు పంచి యిచ్చే రైతన్నా నీవూ ఆలోచించవయా?

భగవంతుడు అన్న ప్రదాతయైననూ నిన్నే కొందరు అన్నదాత అంటారు.

నీపై ఆహార సరఫరా భద్రత నిలిచి ఉంది.

నీవు ధాన్యం పండించడం వల్లనే- ధాన్యం ధనం పశుపుత్ర లాభం అనే ఆర్యోక్తి పుట్టింది. అందరికీ ఆహారధాన్యాల అవసరం ఉన్నది. కొందరికి మాత్రమే చేపలూ, రొయ్యలూ ప్రక్క ఆహారంగా కావాలి! వారైనా ఆహార ధాన్యాలను వండుకుని తినకపోతే జీవితాన్ని సాగించలేరు. జవసత్వాలను పుంజుకోలేరు. పిచ్చుకలు వంటి పక్షులు ధాన్యం తినే బ్రతుకుతాయ్. అందుకే ఆనాటి యిళ్ళ అరుగుల వాసాలపై వరి వెన్నులను కట్టి ఉంచేవారు. ఇప్పుడు అరుగులూ, వాసాలు లేని మిద్దెటిల్లు వచ్చాయ్! కాబట్టి చాలామందికి విషయం తెలియకపోవచ్చుననుట సహజమే! కానీ అన్నపూర్ణ వంటి ఆంధ్రదేశంలో అన్నానికి కరువు రాకూడదు.

అన్నపూర్ణా ఇంటిలోనా అన్నమే కరువాయెనని రైలులో బిచ్చగాడు పాడుతున్నాడు. నా గుండె గుభేల్మన్నది. నా చెవులు వింటున్నవి నిజమా? నిజమౌతాయా? అని బాధపడ్డాను. అన్నపూర్ణ వంటి ఆంధ్రదేశంలో అన్నానికి కరువా! ఏ వూరునందు చూచినా అన్న సత్రములే ఎచ్చోట చూచినా అన్నమో రామచంద్రా- అను అన్నార్తులుండేవారు కాదు!

అతిథి దేవో భవా! అని ఆకలిగొన్న వారి కోసం ఎదురు చూసేవారు. కడుపారా భుజించేవారి కోసం ఎదురుచేసేవారు. పంచభక్ష్యపరమాన్నములతో భోజనంపెట్టి, అతిథి తాంబూల సేవనం చేసేవరకూ వేచి వుండి, అటు తరువాత ఇంటివారు భోజనం చేసేవారు.

ఆ రోజుల్లో డబ్బులు పెట్టి కొనుక్కోవడమంతగా లేదు. వీధి వీధినా ఇంటికి వచ్చి గుప్పెడు బియ్యమిచ్చి ఆకు కూరలను కొనుక్కోవడాన్ని నేను స్వయంగా చూసాను. కిరాణా కొట్టుకు ఇంటిలోని కొబ్బరికాయలిచ్చి కావాల్సిన వస్తువుల్ని తెచ్చుకునేవారం.

ఆనాడు వెండి రూపాయ నాణెములుండేవి. మిశ్రమలోహ నాణెములు వచ్చిన తర్వాత పాత రూపాయ నాణెమునకు రూపాయిన్నర యిచ్చేవారు. ఆనాటి నాణెములు బరువుగా ఉండేవి. ఆరవజార్జి చక్రవర్తి వచ్చేవరకూ రూపాయ నాణెము బరువుగా ఉండేది. ఆ నాణెములో తగరపు లోహ మిశ్రమం ఉండేది కాదు. నిరక్షర ప్రజలను మోసపుచ్చడానికి సత్తు నాణెములను యిచ్చేవారు. అవి అట్ట నాణెముల్లా తేలికగా వుండేవి. మోసపోయేవారు మోసపోతుండగా, తిరస్కరించేవారు తిరస్కరిస్తూండేవారు.

పెళ్ళిళ్ళలోనూ రూ.116లు లాంచనంగా యిచ్చేవారు. ఆ నూట పదహార్లనూ నాణెములుగానే యిచ్చేవారు. ఆనాడు రూపాయినోట్లు యిచ్చే సందర్భాలుండేవి కావు.

అసలు ఆనాడు డబ్బుతోనే పని ఉండేది కాదు. ధాన్యమే ధనమార్పిడిగా ఉండేది. ధనం ధాన్యం పశుపుత్రలాభమ్- అనే సూక్తి ఇక్కారణంగానే పుట్టిందనుకుంటున్నాను.

వరి పొలంలో నూర్పిడి సమయంలో వరిధాన్యమునే బత్తెములుగా కొలిచి యిచ్చేవారు. ఆనాడు బడిపంతుళ్లకూ కూడా ధాన్యం ధనంగా యిచ్చేవారు. ధాన్యం మిల్లులో తమ రుసుముగా ధాన్యమునే తీసుకునేవారు. ఎప్పుడయితే డబ్బు ప్రమేయం వచ్చిందో, అప్పట్నుంచే అక్రమార్జన ప్రారంభమైంది. ధాన్యలక్ష్మి ధనలక్ష్మికి దాసురాలయింది. ధనం మూలం ఇదం జగత్తు అనే సామ్యం పుట్టుకొచ్చింది. ప్రతీ దానికీ డబ్బు డబ్బు; ప్రతీ అవసరానికీ డబ్బు డబ్బు. డబ్బు అనేది ఒక జబ్బుగా మారిపోయింది. ధనం మారకం వచ్చిన తరువాతనే పెళ్ళిళ్ళలో కట్నాల వ్యామోహం పెరిగింది. లాంఛనం అనుమాట లంచంగా మారింది. బహుమానం కూడా ధనరూపమానం అయ్యింది. క్రమంగా నడచిన జీవన సరళి అక్రమ మయమయింది.

దేవుడి మాన్యాలు దెయ్యాలపాలైనట్లు హిందూ ధర్మసత్రాలు, హిందూ దేవాలయములపై ప్రభుత్వం దేవాలయ ధర్మాదాయా శాఖ అంటూ ఓ మొట్టికాయ శాఖను ఏర్పరచింది. ధర్మకర్తలను నియమించిది. అధికారులను నియమించింది. వీరి జీతభత్యముల క్రింద వేలకు వేలు, లక్షలకు లక్షలు కుమ్మరిస్తున్నారు. సెక్యులర్ అన్న పదంలో నలిగిపోతున్న హిందూ దేవాదాయ శాఖ, ఈ వర్తిపులో హిందూయేత రులు మినహాయింపబడ్డారు. ఇది ధర్మాదాయపరమైన ధనాపహరణం అనకూడదు కాబట్టి ప్రధానంగా చెప్పవలసినదేమంటే వరి చేలు చేపలయ్యాయ్ చేటుకాలమని చెప్పాలి. ●


SRI RAJARAJESWARI JEWELLERY

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

# సాయీ అంటే ఓయీ అని పలికినట్లు నవ్వు విరాజిల్లు పూర్ణచంద్ర బింబమోము! నా ఆశీస్సులెప్పుడూ ఉంటాయంటారు! ఆయనే విశ్వయోగి విశ్వంజీ!!



విశేషమేమోగానీ, సాయినాథుని దివ్యపాద ధూళితో పవిత్రమైన షిర్డీ క్షేత్రంలో ఆయన్ను తొలిసారిగా దర్శించి నమస్కరించినపుడు రెండు చేతులా అభయహస్త మిస్తూ 'ఆయుష్మాన్ భవా'యని దీవించారు.

షిర్డీలో దక్షిణ ఇండియా ఆర్యవైశ్య సంఘం భారీ సత్రనిర్మాణానికి శంఖుస్థాపనం విశ్వయోగి చేతులమీదుగా జరిగింది. నిజానికి నేను షిర్డీ వెడతాననుకోలేదు. నా భార్య అనారోగ్యంగా ఉన్నది. ఈ వార్తను గుంటూరు వైశ్యమిత్రులు సుబ్బారావుగారికి ఫోను చేసి చెప్పాను. ఆ మాట ఆయన విశ్వయోగిగారితో చెప్పగా, ఆమెకేంవీ కాదు బయల్దేరి రమ్మను– అని భరోసా యిచ్చారు. ఆ ధైర్యంతోనే షిర్డీ వెళ్లాను. తొలిగా షిర్డీలోనే దర్శించి వారి ఆశీస్సులందుకున్నాను. అప్పట్నుంచీ మార్చి 5వ తేదీన జరిగే ఆయన జన్మదినోత్సవానికి తప్పనిసరిగా గుంటూరు వెళ్ళడం, ఏడవ తేదీన జరిగే నా జన్మదిన పండుగను కూడా ఆయన సమక్షంలోనే జరుపుకోవడం జరుగుతూ వచ్చింది. వారి ఆశీస్సులతో నా భార్య ఆరోగ్యం చెందడం జరిగిందనే నమ్మకం కలిగింది. ఇలా పలు సంవత్సరాలు క్రమం తప్పకుండా స్వామీజీ పుట్టినరోజుకు గుంటూరు వెళ్ళడం జరుగుతూ వచ్చింది. ఇలా నా కుటుంబ సభ్యులు స్వామీజీ భక్తులయ్యారు. చెన్నయ్ వచ్చినప్పుడల్లా వారు మా యింటికి విచ్చేయడంతో, వారి పట్ల నా ఆరాధనా భావం కుసుమిస్తూ వచ్చింది.

అమెరికాలోని న్యూజెర్సీలో ఉన్న మా అబ్బాయి సాయిప్రసాద్, కుటుంబ సభ్యులు వారి భక్తులు కావడం జరిగింది. సంవత్సరానికో పర్యాయం ఆయన అమెరికా వెడుతుండటంతో అమెరికాలో వారికి భక్తులు విశేషంగా పెరిగారు. విశ్వయోగి సంవత్సరంలో ఆరు నెలలు అమెరికాలో ఉంటారు. అమెరికాలో వారు తిరగని ప్రదేశాలు లేవు. షిర్డి సాయికి అఖండ ప్రచారం చేసింది ఆయనే! ఆయన కాలు మోపేంత వరకూ అక్కడ సాత్యసాయీ నామమే అనుక్షణమూ ధ్వనిస్తూండేది.


ఇప్పటికీ అమెరికాలోని పలు నగరాల్లో, సత్యసాయి భక్తులున్నారు! సత్యసాయి మందిరాలున్నాయ్. విశ్వంజీ అమెరికా వెళ్ళిన తరువాత షిర్డీ సాయినామం బహు ప్రచారంలోకి వచ్చింది.

సాయీ అని పిలిస్తే ఓయీ అని పలికే ఆ దత్తాత్రేయావతారుడుండని ప్రదేశం లేనేలేదు. సత్యసాయి నామం స్మరించని దేశమూ లేదు.

నేనొకసారి సత్యసాయి వైటుఫీల్డులో ఉన్నారని వెళ్ళినప్పుడు దేశదేశాల భక్తులు కనిపించారు. వారు చెప్పే దేశాల పేర్లుకూడా నేను యెరుగను. ఏ దేశమూ (దక్షిణాఫ్రికా తక్క) వెళ్ళని సత్యసాయిబాబాకు అందరు భక్తులుండటం ఆశ్చర్యమే అనిపించింది. సాయిని దర్శించి 'సాయీ' అంటే 'ఓయి' అని ప్రతిధ్వనించినట్లు పుట్టపర్తీశ్వర సాయిలో ఈ అనుభూతి కలుగుతుంది. దూరం నుంచీ చూసామా, దగ్గర నుంచీ చూసాము అనే ప్రశ్న రాదు. ఆయన మనల్ని చూసారనే ఆత్మ సంతృప్తిని పొందుతాం. ప్రశాన్తత కలుగుతుంది. అదే బాటలో విశ్వయోగి విశ్వంజీ నడుస్తున్నారు.

ఏడాదికొక పర్యాయం ఆయన అమెరికా సంయుక్త రాష్ట్రాల పర్యటనను నియమంగా పెట్టుకున్నారు. ఆ పర్యటనం 90 రోజులైనా జరుగుతుంది. సాయి మందిరాల ప్రతిష్ట జరుగుతుంది. షిర్డీ సాయి భజన మందిరాలు పెరుగుతున్నాయ్. సాయిని స్మరించిన క్షణమే 'ఓయీ' అని పలికినట్లు విశ్వంజీ తన భక్తుల కోసమే అమెరికా సంయుక్త రాష్ట్రాల పర్యటన చేస్తున్నారు. ●


Beautiful City - Beautiful Hotel



DO NOT MISS

Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225



# మొక్కజొన్న తోటలో ముసిరిన చీకట్లలో... మంచెకాడ కలుసుకో మరువకు మరువకు మామయ్యా

థియేటర్లు, బస్టాండ్లు, మార్కెట్లు... ఎక్కడచూసినా పాప్‌కార్న్ మెషీన్లే. మొక్కజొన్నలు కాలి పేలి వచ్చే ఆ మధురమైన వాసనకు తెలియకుండానే అడుగులు అటువైపుగా సాగుతాయి. ఇప్పుడు పాప్‌కార్న్‌కు తోడుగా ఆ పక్కనే స్వీట్‌కార్న్ బండ్లూ కనిపిస్తున్నాయి. అంత రేటా అనుకుంటూ మొదట్లో ఆ బండి దగ్గరకు వెళ్లడానికి కాస్త సంశయించేవారు. అయితే ఆ మసాలా స్వీట్‌కార్న్ వాసన ఆ రుచిని ఆస్వాదించకుండా ఉంచలేకపోయింది. క్రమంగా పాప్‌కార్న్‌కే పోటీగా మారిపోయింది.

స్వీట్‌కార్న్... పేరుని బట్టే ఇందులో షుగర్ శాతం ఎక్కువ అని తెలిసిపోతుంది. ఇండియన్ కార్న్, షుగర్‌కార్న్, పోల్‌కార్న్... ఇలా రకరకాలుగా పిలుస్తారు. నిజానికి అది అనుకోకుండా పుట్టిన రకం. స్థానిక అమెరికన్లు సహజంగా పెంచే మొక్కజొన్నల్లో జరిగిన జన్యుమార్పుల కారణంగా ఈ రకం పుట్టుకొచ్చింది. అది క్రమంగా వెజిటబుల్ స్నాక్‌గా ప్రాచుర్యం పొందింది. పైగా ఇది సంకరీకరణకు అనుకూలంగా ఉండటంతో అంతటా ఆదరణ పొందింది. లాటిన్ అమెరికన్ దేశాల్లో దీన్ని బీన్స్‌తో కలిపి తింటారు. సమతులాహారం సమకూరుతుంది. ఇండోనేషియాలో దీన్ని పాలల్లో నానబెట్టి తింటుంటారు. సూపుల్లో ఎక్కువగా వాడుతుంటారు. వీటిని కోయకుండా అలాగే చెట్టుకే ఎండనిచ్చి, తీసి వేయిస్తే పాప్‌కార్న్‌లా పేలకుండా రెట్టింపు సైజులోకి ఉబ్బుతాయి. వీటినే కార్న్‌నట్స్ అని పిలుస్తారు. చాలామంది వీటితో పుడ్డింగ్స్ తయారుచేస్తారు. ఈ కార్న్‌మీల్‌ను అనేక వంటల్లోనూ వాడతారు.

ఉడికించిన స్వీట్‌కార్న్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి హృద్రోగాలు. క్యాన్సర్లు తగ్గించేందుకు దోహదపడతాయి. సాధారణంగా కూరగాయలు, పండ్లు తాజాగా ఉన్నప్పటికన్నా ఉడికించినవాటిలో పోషకాలు తగ్గుతాయి. అయితే స్వీట్‌కార్న్ విషయానికొస్తే తాజా వాటికన్నా ఉడికించినప్పుడే వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్ల శాతం పెరుగుతుందట. తియ్యగా ఉండటంతోబాటు ఇతర కార్బోహైడ్రేట్ల ద్వారా వచ్చే క్యాలరీలకన్నా స్వీట్‌కార్న్ తినడంవల్ల వచ్చే క్యాలరీలు ఆరోగ్యరీత్యా మంచివన్న కారణంతో కూడా వీటి వాడకం పెరిగింది. ఇందులో బి1, బి5, సి-విటమిన్, పోలేట్లు, పాస్ఫరస్, పీచు, మాంగనీస్ వంటి పోషకాలతోపాటు ఖనిజాలు కూడా ఎక్కువగా లభ్యమవుతాయి. పైగా ఇందులో క్యారెట్లలో మాదిరిగా బీటా కెరోటిన్ ఎక్కువగా ఉంటుంది. అది ఊపిరితిత్తుల క్యాన్సర్లు రాకుండా కాపాడుతుంది. పొగ తాగేవాళ్ళు రోజూ స్వీట్‌కార్న్ తినడంవల్ల లంగ్‌క్యాన్సర్ వచ్చే శాతం 37 శాతం తగ్గుతుందట. వీటిని ఎక్కువగా తినడంవల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందట. ఎందుకంటే జ్ఞాపకశక్తి కారణమైన థైమీన్ ఇందులోని బి-విటమిన్‌లో దొరుకుతుంది. పిల్లలు సమపాళ్లలో వీటిని తినడంవల్ల జ్ఞాపకశక్తీ, తెలివితేటలూ పెరుగుతాయట. మరో ముఖ్యమైన అంశం ఏమంటే బి-విటమిన్లలో ఎక్కువగా ఉండే పాంథోథెనిక్ అమ్లం కూడా స్వీట్‌కార్న్‌లో పుష్కలంగా ఉంటుంది. ఒత్తిడి, ఆందోళనలకు లోనయిన సందర్భాల్లో శక్తిని విడుదల చేసేందుకు ఈ అమ్లం దోహపడుతుంది.

## పోషకాలు

(100 గ్రా. తాజా గింజల్లో)

| | | |
|---|---|---|
| శక్తి | : | 86 కిలో క్యాలరీలు |
| పిండి పదార్థాలు | : | 19,02 గ్రా. |
| కొవ్వులు | : | 1.18 గ్రా. |
| పీచు | : | 2.7 గ్రా. |
| ప్రోటీన్లు | : | 3.2 గ్రా. |
| నీరు | : | 75.96 గ్రా |
| థైమీన్ | : | 0.2 మి.గ్రా. |
| విటమిన్ సి | : | 6.8 గ్రా. |
| ఐరన్ | : | 0.52 గ్రా. |
| మెగ్నీషియం | : | 37 మి.గ్రా. |
| పొటాషియం | : | 270 మి.గ్రా |

కాల్చిన మొక్కజొన్న కండెలే కాదు... వేయించిన మొక్కజొన్న గింజలు కూడా ఎంతో రుచి. ఎంతో రుచి హాయ్ హాయ్ అంటారు.

మొక్కజొన్నలో చాలా లాభాలున్నాయ్.

భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల వారు దీన్ని ప్రధాన ఆహారంగా చేసుకున్నారు. మొక్కజొన్న గింజలే కాకుండా మొక్కజొన్నలోని ప్రతి భాగమూ ఉపయుక్తమే! మొక్కజొన్న కండెకు ఉన్న గోధుమ రంగు జుట్టును మాస్కులకి, పరుపుల తయారీలోనూ, బుట్టల తయారీలోనూ ఉపయోగిస్తారు. ఆహార పదార్థాల తయారీలో మొక్కజొన్న పిండిని ఎక్కువగా వాడతారు. ముఖ్యంగా చికెన్‌లో, సూపుల తయారీలో దీన్ని తప్పకుండా ఉపయోగిస్తారు. కేవలం తినడానికి మాత్రమేనా అని మీరు అనుకోవక్కర్లేదు. మొక్కజొన్న పిండిలో తయారుచేసిన గంజిని బట్టలకు పెట్టుకుంటే స్టిఫ్‌గా ఉంటాయి. బట్టలకు మెరుపు కూడా వస్తుంది. కొన్ని వస్త్ర పరిశ్రమల వారు దీన్ని ఉపయోగిస్తున్నారు. ఇలా ఎన్నో ఉపయోగాలున్నాయి. ●

## గతం ఒకసారి ముచ్చటించుకుందాం!

# ప్రతిభావ్యుత్పత్తులు గల ప్రతీ రచయితా పరితల ఉల్లముల నుత్పల్లింప చేస్తూనే ఉంటాడు!

### - కర్మేణా వృత్తిధర్మంలో లీనమయ్యే వానికి భగవంతుని అనుగ్రహం సిద్ధిస్తుంది! -

పత్రికా రచయిత జీవితం చివురుటాకు వంటిది. ఏ చిన్ని ముల్లు తగిలినా, అది చినిగిపోతుంది; అలాగే ఉండి ఉంటే దానిపైనున్న లేతపచ్చని, ఎరుపు రంగులు ఎండిపోతాయ్.

మిత్రుల గుండెల్లో నేను ఉంటానో, లేనోకాని, శత్రువుల గుండెల్లో కల కాలం నేను ఉంటానన్నాడో రచయిత.

కొంతమంది శిల్పులు చెక్కిన అందాన్ని చూచి మురిసిపోతారు. ఏ రాజు, యిలాటి అందంగా కట్టించాడో – అని మురిసిపోతారు, పొగుడుతారు. కానీ ఏ శిల్పి ఉలితో దాన్ని తీర్చాడో – అని అనుకోరు. అదే ప్రతిభావ్యుత్పత్తులతో రసస్ఫూరకంగా చెప్పే అర్హుకుడైన రచయితను కూడా జ్ఞాపకం ఉంచుకుంటారా అన్నది సందేహం.

నిజానికి నా పత్రికా రచనా, సారధ్యం 'మధురవాణి' పక్షపత్రికతో ప్రారంభమైంది. సినిమా విషయాలు కూడుకున్న పత్రిక యైనప్పటికినీ, ఆధ్యాత్మిక విషయోక్తులనూ, వ్యక్తులనూ, గురువులనూ గూర్చి వ్రాస్తూనే వచ్చాను.

ఆ పత్రిక నా మూలధనం వేంకటేశ్వరానుగ్రహమే! నేను ప్రఖ్యాత సినీ రచయిత శ్రీ వెంపటి సదాశివబ్రహ్మంగారితో కలిసి తిరుమల వేంకటేశ్వరుని దర్శనానికి వెళ్లాను. అదే నేను మొట్టమొదటిగా తిరుమల వెళ్లడం. 'మధురవాణి' పత్రికను వెలువరించాలనెడి సంకల్పం నాలో ఉన్నది. చెన్నయ్ తిరిగి వచ్చేసరికి మీరు 'మధురవాణి' పత్రికను వెలువరిస్తున్నారని విన్నాను. ఇదిగో నా అడ్వాన్సు అంటూ ఓ ఏజెంటు రూ. 558/–ల్ను యిచ్చి వెళ్ళాడు. డి.వి.యస్. రాజుగారు తాను నిర్మిస్తున్న ఇండో సోవియట్ చిత్రం 'పరదేశి' చిత్ర ప్రకటన యిచ్చారు. ఫ్లడ్‌లైటు అడ్వర్టయిజింగ్ సుబ్బారాయుడు గారొక అడ్వర్టయిజ్‌మెంటు, ఎన్టీ రామారావు గారు తమ 'పాండురంగ మహాత్మ్యం' చిత్రం అడ్వర్టయిజ్‌మెంటును రూ. 500లు రొఖ్ఖంతో యివ్వడం, నటుడు రాజనాల కొంత రొఖ్ఖం యివ్వడంతో పత్రిక ప్రారంభమైంది. 'వినా వేంకటేశం ననాధో ననాథః సదా వేంకటేశమ్ స్మరామి స్మరామి' అని స్మరించి పత్రికను ప్రారంభించాను.

ఆంధ్రదేశమంతటా ఏజెంట్లు కావలసిన ప్రతులకు డబ్బు పంపడం, ధనికొండ హనుమంతరావు గారు తమ క్రాంతి ప్రెస్సులో అచ్చు వేయడంతో 'మధురవాణి' రూపురేఖా విలాసాలను పుంజుకున్నది. ప్రతీ చిత్ర నిర్మాతా, దర్శకుడూ, నటీనటులతో నాకున్న మంచితనం, పత్రిక పురోభివృద్ధికి మరింత తోడ్పడింది.

అప్పట్లో నేను వ్రాసిన 'భామాకృష్ణ' నృత్య నాటకం నా భవిష్యత్తుకు బంగారు పూతను పూసింది.

తమిళనాడులోని ఆయురారోగ్య ఐశ్వర్యపీఠం వారు 'విద్యావిశారద' బిరుద ప్రదానం చేయడం, రాజ్‌బాబు పెద్ద పెట్టున సన్మానం చేస్తూ, పర్సును బహూకరించడం 'రామరాజ్ ప్రింటర్స్'ను స్థాపించడంతో ఒక స్థిరత్వం ఏర్పడింది. నేటికీ రామరాజ్ ప్రింటర్సు తెలుగువారితోబాటు తమిళులలో కూడా మంచి ప్రాచుర్యం సంపాదించింది. అనేక ధర్మసంస్థలతో సంబంధం కల్పించింది. గొప్ప గొప్ప గ్రంథాలను అచ్చువేసే అదృష్టం కూర్చింది. మద్రాసులో ప్రముఖ ముద్రణాలయముల సరసన నిలబెట్టింది. నిజానికిదే ఆనాటి పునాది. బలిష్టంగా లేనిచో నా జీవితం వికసించేది కాదు. ❑

---

జానపద కథ

## బుర్రగోకుడు రాగం

ఒక రాజుగారి సభకు ఒక సంగీత విద్వాంసుడు వచ్చి, కచేరీ చేయటానికి అనుమతిని అడిగాడు. రాజు "రేపు రండి" అని చెప్పాడు. రాజు గారికి సంగీత జ్ఞానం ఏమీ లేదు. ఆయన మంత్రిగారికి తెలుసు. రాజు మంత్రిని సంప్రదించాడు.

మంత్రి "రాజా! మీకు కొన్ని గుర్తులు చెబుతాను. అవి వాడు పాడే రాగాలను అనుసరించి ఉంటాయి. ముక్కుగోకితే ముఖారి, కన్ను గీటితే కల్యాణి, కాలు సాచితే కలహప్రియ, కన్ను మూస్తే కాంభోజి" అని మంత్రి గుర్తులు చెప్పాడు. రాజు గుర్తులన్నీ రాసుకున్నాడు.

మరుసటి రోజు విద్వాంసుడు సంగీతం పాడుతూ ఉన్నాడు. సభ క్రిక్కిరిసిపోయింది. గాయకుడు పాడే రాగాలకు ముందు చెప్పినట్లుగా గుర్తులు చూపిస్తూ ఉన్నాడు మంత్రి. మంత్రి చెప్పినట్లుగానే ఆయా రాగాలను వరుసగా చెప్పాడు. రాజు సంగీతం తెలిసినవాడని గాయకుడు 'రవిచంద్రిక' రాగాన్ని ఆలపించాడు. మంత్రికి ఆ రాగం గురించి తెలియలేదు. గుర్తుతోచక బుర్ర గోకుకున్నాడు. రాజుకు వ్రాసి ఇచ్చిన పత్రంలో ఆ రాగం లేదు. ఇది అదే రాగం అయి ఉంటుందని ఆలోచించి, "ఆహా! ఇది ఏమి బుర్రగోకుడు రాగం" అన్నాడు. సభికులంతా నవ్వారు. గాయకుడు కూడా వాళ్లతో పాటు నవ్వాడు.

(ఆధారం : పిట్టకథలు, అయ్యగారి వీరభద్రరావు, 1966)

---

## పాశ్చాత్య శాస్త్రవేత్తలు - చార్లెస్ అగస్టిన్ డి.కూలంబ్



స్థిరవిద్యుత్ ఉన్నది.. ఇది ప్రవహించదు. పుట్టిన చోటే కదల కుండా ఉంటుంది. విద్యుత్తును కొలవ టానికి చాలామంది శాస్త్రవేత్తలు ప్రయత్నిం చారు, విఫలమయ్యారు. అలా కాకుండా మొట్ట మొదటిసారి విద్యుత్‌ను కొలిచి విజయం సాధిం చినవాడు ఫ్రెంచి ఆర్మీ ఇంజనీరు "కల్నల్ చార్లెస్ అగస్టిన్ డి. కూలంబ్". ఆయన ఫ్రాన్స్‌లో అంగొలెమె అనేచోట జన్మించారు. మిలటరీ ఇంజనీరుగా శిక్షణ పొంది, ఇంజనీరింగ్ సలహాదారుగా పనిచేశాడు. భౌతిక శాస్త్రంలో కృషి చేశాడు. 'యథాస్థితి పీడనానికి ఘర్షణ అనుపాతంలో ఉంటుంద"న్నాడు. దీనినే "కూలంబ్ న్యాయం" అన్నారు. విద్యుచ్ఛక్తి రంగంలో కృషి చేశాడు. మెలిక త్రాసును ఉపయోగించి సున్నితమైన ప్రయోగాలు చేశాడు. "విలోమ వర్గ సూత్రా"న్ని తెలియజేశాడు. గురుత్వ బలం, విద్యుత్ బలం, అయస్కాంత బలం ఈ మూడింటికీ ఒకే సూత్రం వర్తిస్తుందని తెలిపారు. 'ఒక యాంపియర్ విద్యుత్తు ఒక సెకన్ సేపు ప్రవహిస్తే ఒక "కూలంబ్" అవుతుంది అని విద్యుత్ ఛార్జి ప్రమాణానికి ఆయన పేరు పెట్టారు.